


# విజయభాను

46 Years of Excellence విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, శనివారం 08-07-2023 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 236 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## సీఎం జగన్ వైఎస్సార్ జిల్లా పర్యటన



అమరావతి (విజయభాను న్యూస్) : వైఎస్సార్ జిల్లా: జూలై 8 నుంచి 10 వరకు మూడు రోజుల పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ జిల్లాలో పర్యటించ నున్నారు. జూలై 8న దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొనున్నారు. 8వ తేదీ మధ్యాహ్నం 2.05 గంటలకు వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ, వైఎస్సార్ ఘాట్‌కు చేరుకోనున్న సీఎం.. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన ఘాట్ వద్ద నివాళులర్పించనున్నారు. అనంతరం తిరిగి ఇడుపులపాయలో తన నివాసానికి సీఎం చేరుకోనున్నారు.

### 9వ తేదీ పర్యటన

రెండో రోజు పర్యటనలో భాగంగా 9వ తేదీ ఉదయం 9.20 గంటలకు గండిపేట చేరుకోనున్న సీఎం జగన్.. గండిపేట వద్ద ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు శంకు స్థాపన చేయనున్నారు. అనంతరం వ్యూ పాయింట్‌ను పరిశీలించనున్నారు. ఆ తర్వాత పులివెందుల చేరుకుని నూతనంగా నిర్మించిన మున్సిపల్ ఆఫీసు భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు.

అనంతరం పులివెందుల, రాణితోపు చేరుకుని నగరవనం ప్రారంభించ నున్నారు. అక్కడ నుంచి గరండాల రివర్ ఫ్రంట్ చేరుకుని.. గరండాల కెనాల్ డెవలప్‌మెంట్ ఫేజ్ 1 పనులను సీఎం ప్రారంభించ నున్నారు. తర్వాత పులివెందులలోని నూతనంగా నిర్మించిన (వైఎస్సార్ ఐఎస్‌టిఏ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించ నున్నారు. ఆ తర్వాత పులివెందులలోని ఏపీ కార్ల్‌లో ఏర్పాటు చేసిన న్యూ టెక్ బయో సైన్సెస్‌ను సీఎం ప్రారంభిం చున్నారు. తిరిగి మధ్యాహ్నం 2.30 గంటలకు పులివెందులలో వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమీకి ప్రారంభోత్సవం చేయనున్నారు. కార్యక్రమం అనంతరం ఇడుపులపాయ చేరుకోనున్నారు.

### 10వ తేదీ పర్యటన

మూడోరోజూ వైఎస్సార్ జిల్లాలో పర్యటించ నున్న ముఖ్యమంత్రి.. ఉదయం 9 గంటలకు ఇడుపులపాయ నుంచి బయలుదేరి కడప చేరుకోనున్నారు. కడప పట్టణంలోని రాజీవ్ మార్గ్, రాజీవ్ పార్కుతో పాటు పలు అభివృద్ధి పనులనూ సీఎం ప్రారంభించనున్నారు. అనంతరం కడప నుంచి కొప్పర్తి బయలుదేరి వెళ్లనున్న సీఎం.. కొప్పర్తి పారిశ్రామికవాడలో అల్ డిక్సన్ యూనిట్‌ను ప్రారంభోత్సవం చేయడంతో పాటు పలు పారిశ్రామిక యూనిట్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత కొప్పర్తి నుంచి కడప చేరుకుని అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు తాడేపల్లికి సీఎం చేరు కోనున్నారు.

## ఒడిశా రైలు దుర్ఘటన.. ముగ్గురు రైల్వే సిబ్బంది అరెస్టు

భువనేశ్వర్: ఒడిశా రైలు ప్రమాద ఘటన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో దర్యాప్తు చేపడుతోన్న సీబీఐ రైల్వేశాఖకు చెందిన ముగ్గురు ఉద్యోగులను అరెస్టు చేసింది. అరెస్టయిన వారిలో సెక్షన్ ఇంజినీర్ (సిగ్నల్) అరుణ్ కుమార్ మహంత, సెక్షన్ ఇంజినీర్ మొహమ్మద్ అమిర్ ఖాన్, టెక్నిషియన్ పప్పు కుమార్‌లు ఉన్నారు. సాక్ష్యాలను నాశనం చేయడం తదితర అభియోగాలను వారిపై మోపింది. ఒడిశా బాలేశ్వర్ జిల్లాలోని బాహానగా బజార్ రైల్వేస్టేషన్ వద్ద గత నెలలో మూడు రైళ్లు ఢీకొన్న ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 293 మంది మృతి చెందగా.. 1000మందికి పైగా గాయపడ్డారు. ఈ ప్రమాదానికి రాంగ్ సిగ్నలింగే కారణమని ఇటీవల 'రైల్వే భద్రత కమిషనర్'దర్యాప్తు నివేదిక స్పష్టం చేసింది.

## కేరళలో అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్..

**బ్రెయిన్ ఇన్ఫెక్షన్ కారణంగా 15 ఏళ్ల బాలుడు మృతి**

**అప్రమత్తమై ప్రజలకు హెచ్చరికలు చేసిన ప్రభుత్వం**

కేరళ : కేరళ ప్రజలను ఇప్పుడు మరో అరుదైన వ్యాధి తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ కారణంగా 15 ఏళ్ల బాలుడు చనిపోవడంతో స్థానికులకు ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఈ ఘటనతో కేరళ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రజలను అప్రమత్తం చేస్తోంది. వర్షాకాలం నేపథ్యంలో కలుషితమైన నీటిలో స్నానం తరువాయి 2లో..

## గీతా ప్రెస్.. కోట్ల మంది విశ్వాసం, దేవాలయం

**గీతా ప్రెస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోదీ**



గోరఖ్‌పూర్: గీతా ప్రెస్ కేవలం పుస్తకాలు ముద్రించే ముద్రణాలయం మాత్రమే కాదని, కోట్ల మంది విశ్వాసం, దేవాలయమని ప్రధాని మోదీ అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ లోని గోరఖ్‌పూర్ వారణాశి లో ప్రధాని మోదీ శుక్రవారం పర్యటించారు. గోరఖ్‌పూర్ - లఖ్‌నవూ, జోధ్‌పూర్- అహ్మదాబాద్‌ల మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు. గోరఖ్‌పూర్-లఖ్‌నవూ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అయోధ్య మీదుగా ప్రయాణిస్తుంది. వీటితోపాటు వారణాశిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. అనంతరం గీతా ప్రెస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. “గీతా ప్రెస్ చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం గాంధీ శాంతి బహుమతిని ప్రకటించింది. గీతా ప్రెస్‌తో గాంధీజీకి ప్రత్యేక అనుబంధం ఉంది. కళ్యాణ పత్రిక ద్వారా గీతా ప్రెస్ కోసం ఆయన ఎన్నో రచనలు చేశారు. గీతా ప్రెస్ భారత దేశాన్ని ఏకం చేయడంతోపాటు, దేశ ఐకమత్యానికి బలాన్ని చేకూరుస్తుంది. 15 భాషల్లో 1,600 పైగా ప్రచురణలు చేసింది. 1923లో గీతా ప్రెస్ ఆధ్యాత్మిక వెలుగులను ప్రారంభించింది. ప్రస్తుతం అది మానవత్వానికి దిక్సూచిగా మారింది. వందల ఏళ్ల క్రితం వలసవాద శక్తులు భారత దేశాన్ని దోపిడీ చేసి, మన గురుకులాలను ధ్వంసం చేశాయి. అలాంటి సమయంలో గీతా ప్రెస్ మార్గదర్శిగా నిలిచి దేశవ్యాప్తంగా ఎంతో మందికి చేరువైంది. అలాంటి తరువాయి 2లో..

## ఎస్వీబీసీకి విశ్వవ్యాప్త గుర్తింపు

- రాబోయే రోజుల్లో మరింత విస్తృతంగా ధర్మప్రచార కార్యక్రమాలు
- 15వ వార్షికోత్సవంలో టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి

తిరుమల/తిరుపతి(విజయభాను న్యూస్): నాలుగేళ్ల తమ ధర్మకర్తల మండలి హయాంలో శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందని టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి చెప్పారు. రాబోయే రోజుల్లో ఎస్వీబీసీ ద్వారా మరింత విస్తృతంగా ధర్మప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని తెలిపారు. ఎస్వీబీసీ 15వ వార్షికోత్సవం శుక్రవారం తిరుపతిలోని ఛానల్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావడానికి కూడా భయపడిన సమయంలో ఈవో ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా చక్కటి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేశారని చెప్పారు. ఎస్వీబీసీ ద్వారా ప్రసారం అయిన





సుందరకాండ, భగవద్గీత లాంటి పారాయణాలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయన్నారు. తద్వారా ఛానల్‌కు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వీక్షకులు పెరిగారని, ఎస్వీబీసీ యూట్యూబ్, ఆన్‌లైన్ రేడియో కూడా భక్తుల ఆదరణ పొందుతున్నాయని చెప్పారు.

హిందీ, తమిళం, కన్నడ భాషలకు ఆయా కేంద్రాల్లో స్టూడియోలు నిర్మించి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా భక్తులను ఆకట్టుకునేలా కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి కూడా మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు.టీటీడీ ఈవో, ఎస్వీబీసీ ఎండి ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమష్టి కృషితో ఛానల్ తరువాయి 2లో..

## ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన పెనుప్రమాదం

## షార్ట్‌సర్క్యూట్‌తో 5 బోగీలు దగ్ధం

యాదాద్రి : యాదాద్రి జిల్లాలో శుక్రవారం ఉదయం ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా బోగీలో మంటలు చెలరేగి మొత్తం 5 బోగీలకు ఒక్కసారిగా వ్యాపించాయి. ప్రయాణీకులంతా రైలు నుండి కిందికి దిగిపోవడంతో పెనుప్రమాదం తప్పింది. తొలుత ఎస్ 4, ఎస్ 5 బోగీల్లో దట్టమైన పొగలు వస్తున్నట్లు గుర్తించిన సిబ్బంది వెంటనే లోకోపైలట్‌కు సమాచారం అందించారు. దీంతో రైలును పగిడిపల్లి-బమ్మాయిపల్లి మధ్య ఆపేశారు. భయాందోళనలతో ప్రయాణికులంతా రైలు నుండి కిందికి దిగిపోయారు. ఈ ఘటనలో 5 బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలుకాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలికి చేరుకున్న రైల్వే సిబ్బంది బోగీల మధ్య తరువాయి 2లో..




## సృజనాత్మక ఆలోచనలతో సమిష్టిగా పనిచేయండి



- కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి నారాయణ స్వామి
- ఏయూలో ప్రారంభమైన డిజైన్ థింకింగ్‌పై రెండు రోజుల జాతీయ సదస్సు

ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** సృజనాత్మక ఆలోచనలతో సమిష్టిగా పనిచేయాలని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి ఏ.నారాయణ స్వామి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ట్రాన్స్ డిసిప్లీనరీ హబ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న డిజైన్ థింకింగ్‌పై రెండు రోజుల జాతీయ సదస్సుకు ఆయన తరువాయి 2లో..

# ఇకో - వైజాగ్ పై చిత్రలేఖన పోటీలు



మధురవాడ (విజయభాను న్యూస్) : ఇకో – వైజాగ్ నిర్వహించడం ద్వారా విద్యార్థులలో పర్యావరణం పై సృజనాత్మకను పెంపొందించగలమని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన జోన్ 2 పరిధి మధురవాడలోని చంద్రంపాలెం హైస్కూల్లో నిర్వహించిన ఇకో – వైజాగ్ కాన్సెప్ట్ పై చిత్రలేఖన పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో పర్యావరణం పై సృజనాత్మకను పెంపొందించడంలో భాగంగా ఇకో – వైజాగ్ కాన్సెప్ట్ పై చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కాంటెస్ట్ ను రేంజర్ ఫోర్స్ అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తుందని, విశాఖ నగర పరిధిలో ఉన్న 592 ప్రైవేటు, ప్రభుత్వ పాటశాలలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇకో – వైజాగ్ కాన్సెప్ట్ పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగిందని, చంద్రంపాలెం హైస్కూల్లో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఇకో – వైజాగ్ లో గల ఇకో క్లీన్, ఇకో గ్రీన్, ఇకో బ్లూ, ఇకో జీరో ప్లాస్టిక్, ఇకో జీరో పొల్యూషన్ అనే ఐదు కాన్సెప్ట్ లలో ఎదేని ఒక కాన్సెప్ట్ ను థీమ్ గా ఎంచుకొని విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిఇఓ శ్రీనివాసరావు, హై స్కూల్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం ఎసిఎమ్ విద్యార్థి విభాగం సమావేశం



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు సభ్యులుగా గల అమెరికన్ కంప్యూటింగ్ మెషినరీ (ఎసిఎమ్) విద్యార్థి విభాగం శుక్రవారం సమావేశం అయింది. ఈ సమావేశానికి ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ వి.ఎన్.కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్, సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్.శిరీష, ఎసిఎమ్ విద్యార్థి విభాగం సలహాదారు డాక్టర్ జే.హైమా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఘనంగా పిపి 1 లో శ్రీ వినాయకస్వామి, శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల 5వ వార్షికోత్సవం



మధురవాడ (విజయభాను న్యూస్) : మధురవాడ 5 వ వార్డు పరదేశి పాలెం పిపి 1 కాలనీ లో వినాయకుడు, శ్రీ ఆంజనేయ స్వామి వార్ల ఆలయాల 5వ వార్షికోత్సవము శుక్రవారం కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధితులుగా కార్పొరేటర్ మొల్లిహేమలత దంపతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం వితరణ కార్యక్రమమును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొల్లి హేమలత మాట్లాడుతూ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. గతంలో కూడా కాలనీ ప్రధాన మార్గంలో కొత్త వీధిలైట్లు వేయించామని, పారిశుధ్యం, త్రాగునీరు తదితర సమస్యలు పరిష్కరించామని గుర్తు చేశారు. ముఖ్యంగా కాలనీలో యూజీడి సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలో పంపామని గుర్తు చేసారు. అలాగే కాలనీ లో అంగన్వాడి భవనం మరియు వార్డ్ సచివాలయం భవనం కాలనీలో నిర్మించాల్సిన అవసరం ఉందని, దసలవారీగా కాలనీలో గల సమస్యలు అన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, టిడిపి సీనియర్ నాయకులు వాండ్రాసి అప్పలరాజు, నమ్మి శ్రీను, వియ్యపు నాయుడు, శ్రావణ, కొండపు రాజు, మొకర రవికుమార్ కాలనీ పెద్దలు రాజు, సురేష్, ఉమాదేవి ,రాధాకృష్ణ , రాంబాబు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గీతా ప్రెస్.. కోట్ల మంది

# విశ్వాసం, దేవాలయం

సంస్థ శతాబ్ది ఉత్సవాలన వీక్షించడం మనందరి అదృష్టం. గీతా ప్రెస్ కేవలం ప్రెస్ మాత్రమే కాదు. కోట్ల మంది ప్రజల విశ్వాసం, ఎంతో మందికి దేవాలయం" అని ప్రధాని మోదీ తెలిపారు.

ఇటీవలే కేంద్ర ప్రభుత్వం గీతాప్రెస్ ప్రచురణ సంస్థకు గాంధీ శాంతి పురస్కారాన్ని అందజేసింది. అహింస, గాంధేయ పద్ధతుల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ పరివర్తన కోసం అందించిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్టు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. అయితే, అవార్డు కింద ఇచ్చే రూ. కోటి నగదును గీతా ప్రెస్ తిరస్కరించింది. ఆ మొత్తాన్ని వేరే చోట ఖర్చు చేయాలని కేంద్రాన్ని కోరింది. మరోవైపు ఈ పురస్కారానికి గీతా ప్రెస్‌ను ఎంపిక చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పుబట్టింది.

# కేరళలో అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్..

చేయ వద్దని కేరళ వాసులకు సూచించింది. తాజా ఘటనతో ఇదే అరుదైన వ్యాధి సోకి కేరళలో చనిపోయిన వారి సంఖ్య ఆరుకు చేరడంతో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అలప్పుజ జిల్లా పనవల్లికి చెందిన 15 ఏళ్ల బాలుడు ఇటీవల మృతి చెందాడు. ఆ బాలునికి ప్రైమరి అమీబిక్ మెనింజో ఎన్‌సైఫలిటిస్ – పీఏఎమ్ అనే అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ సోకిందని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు. అయితే ఈ వ్యాధి సోకి ఇప్పటి వరకు కేరళలో చనిపోయిన వారి సంఖ్య ఆరుకు చేరుకున్నట్లు మంత్రి తెలిపారు. 2016 లో ఈ ప్రైమరి అమీబిక్ మెనింజో ఎన్‌సైఫలిటిస్ వ్యాధి తొలిసారి అలప్పుజ జిల్లాలో వెలుగు చూసిందని ఆమె పేర్కొన్నారు. ఆ సమయంలో ఈ వ్యాధితో ఒకరు చనిపోయినట్లు తెలిపారు. ఆ తర్వాత 2019 లో మలప్పురం జిల్లాలో ఇదే వ్యాధితో మరో వ్యక్తి మృతి చెందినట్లు చెప్పారు. ఇక 2020 లో కోజికోడ్ జిల్లాలో ఒకటి.. మలప్పురం జిల్లాలో మరొకటి.. 2022 లో త్రిశూర్‌లో ఒక మరణం నమోదైనట్లు వెల్లడించారు. దీంతోపాటు ఇప్పటివరకు ఈ వ్యాధి సోకిన వారందరూ చనిపోయారని తెలిపారు. ఈ ప్రైమరి అమీబిక్ మెనింజో ఎన్‌సైఫలిటిస్‌లో మరణాల రేటు 100 శాతంగా ఉందని మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు.

ఏంటీ ఈ ఇన్ఫెక్షన్

ఈ ప్రైమరి అమీబిక్ మెనింజో ఎన్‌సైఫలిటిస్‌కు సంబంధించి వైద్య నిపుణులు కొన్ని విషయాలు వెల్లడించారు. ఇది కలుషితం అయిన నీటిలో స్వేచ్ఛగా తిరిగే అమీబా కారణంగా సోకుతుందని చెప్పారు. ఈ ఇన్ఫెక్షన్ మొదట ముక్కులోకి ప్రవేశించి.. అక్కడి నుంచి మెదడుకు చేరుతుందని అమెరికాకు చెందిన సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ – సీడీసీ వెల్లడించింది. మెదడులోకి చేరిన తర్వాత అక్కడి ముఖ్యమైన భాగాలపై దాడి చేస్తుందని.. దీని వల్ల నాడీ వ్యవస్థ దెబ్బ తింటుందని సీడీసీ తెలిపింది. దాంతో ప్రైమరి అమీబిక్ మెనింజో ఎన్‌సైఫలిటిస్ వ్యాధి వస్తుందని పేర్కొంది. ఈ ప్రైమరి అమీబిక్ మెనింజో ఎన్‌సైఫలిటిస్ సోకిన వారికి భరించలేని తలనొప్పి వస్తుందని.. ఇదే మొదటి లక్షణమని తెలిపింది. ఆ తర్వాత మానసిక సంతులత దెబ్బతినడం, భ్రాంతికి గురవడం వంటి అనారోగ్య సమస్యలు మొదలవుతాయని వెల్లడించింది.

ఎక్కడ వెలుగుచూసింది

అయితే ఈ ప్రైమరి అమీబిక్ మెనింజో ఎన్‌సైఫలిటిస్ ఇన్ఫెక్షన్ గతంలో దక్షిణాఫ్రికాలోనూ వెలుగు చూసిందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఇది అంటు వ్యాధి కాదని వైద్యులు తేల్చారు. దీంతో వేగంగా వ్యాప్తి చెందకుండా ఉంటుందని చెప్పడం కాస్త ఊరట కలిగిస్తోంది. అయితే ఇప్పటి వరకు ప్రభావవంతమైన ఔషధం అందుబాటులో లేదని సీడీసీ చెప్పింది. ఇప్పటికే ఉన్న కొన్ని రకాల ఔషధాల సమ్మేళనాలతో తాత్కాలికంగా చికిత్స అందిస్తున్నారని వివరించింది. ఈ ప్రైమరి అమీబిక్ మెనింజో ఎన్‌సైఫలిటిస్ ఇన్ఫెక్షన్ దృష్ట్యా కేరళ వైద్యారోగ్య శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. వర్షాకాలం నేపథ్యంలో కలుషితమైన నీటిలో స్నానాలు చేయొద్దని హెచ్చరికలు జారీ చేసింది.

# ఎస్వీబీసీకి విశ్వవాప్త గుర్తింపు

ఈ స్థాయికి చేరుకుందనిచెప్పారు. టీటీడీ సంస్థలతోపాటు సంస్కృత విశ్వవిద్యాలయంలోని పండితులు, ప్రవచనకర్తలు, మేధావులను అనుసంధానం చేసి చక్కటి కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. జూల్కె 3వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీమద్ భాగవతం ప్రవచనానికి విశేషమైన స్పందన వస్తోందని, యూట్యూబ్‌తోపాటు ఛానల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారని చెప్పారు. భక్తితోపాటు సమాజంలో మంచిని పెంపొందించడానికి జరుగుతున్న కృషిని భవిష్యత్తులో మరింతగా ముందుకు తీసుకుపోవడానికి ఛానల్ ఉద్యోగులు పని చేయాలని పిలుపునిచ్చారు.ఎస్వీబీసీ ఛైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర మాట్లాడుతూ ఉద్యోగులు భక్తిమార్గంలో ఛానల్‌ను ప్రగతిపథంలో నడిపిస్తున్నారని చెప్పారు.

ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ్‌కుమార్ వార్షిక నివేదికను చదివి వినిపించారు. రాబోయే రోజుల్లో రూపొందించనున్న కార్యక్రమాలను వివరించారు. వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన వివిధ క్రీడాపోటీల విజేతలకు టీటీడీ ఛైర్మన్, ఈవో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డులు సభ్యులు నందకుమార్, టీటీడీ జేఈవో సదా భార్గవి, ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్వీబీసీ బోర్డు సభ్యురాలు వసంత కవిత, సలహాదారు నాగదుర్గారావు పాల్గొన్నారు.

# సృజనాత్మక ఆలోచనలతో సమిష్టిగా పనిచేయండి

ముఖ్య అతిధిగా వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ డిజైన్ థింకింగ్ మైండ్‌సెట్‌ని అలవాటు చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో డిజైన్ థింకింగ్ బలమైన సాధనంగా మార్పుచెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విభిన్న శాస్త్ర అంశాలను మిళితం చేస్తూ సదస్సు నిర్వహణ చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయ విజేతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలుస్తారన్నారు. ప్రతీ వ్యక్తి తన సామర్థ్యాలను రుజువు చేసుకునే వేదికలుగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తున్నాయన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్న విధానం పట్ల కేంద్ర మంత్రి హర్షం వ్యక్తం చేశారు. దార్శినికతతో పనిచేస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి నాయకత్వం ప్రగతి చోదకంగా నిలుస్తుందన్నారు. జ్ఞానానికి ఉన్నత వేదికగా ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలుస్తున్న విధానం ఆదర్శనీయమన్నారు.

డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వై.శ్రీనివాస రావు మాట్లాడుతూ ట్రాన్స్ డిసిప్లీనరీ రీసెర్చ్ నేడు ఎంతో అవసరమన్నారు. సాధారణ విషయాలకు భిన్నంగా సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు జరపాలని సూచించారు. ఆలోచన నుంచి ఆచరణలో చూపే వరకు అనేక సవాళ్లు ఎదురవుతాయన్నారు. వీటిపై నిరంతరం మేధోచర్చలు జరిగితే పరిష్కారాలను చూపడం వీలవుతుందన్నారు. సృజనాత్మక పరిశోధనలను నిరంతరం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. 2047 నాటికి భారత దేశం కొన్ని రంగాలలో తనకంటూ ఒక గుర్తింపును సంపాదించుకునే దిశగా పనిచేస్తోందన్నారు. ఇటీవల తాను హాజరైన సాంకేతిక ఆవిష్కరణల పోటీలో 22 సంవత్సరాల యువకుడు అభివృద్ధి చేసిన సాంకేతికతను వివరిస్తూ దీని రూపకల్పనలో ఉన్న అనేక సూక్ష్మ అంశాలు, విభిన్న శాస్త్రాలపై అవగాహన ఆవశ్యకతను వివరించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సుస్థిర పరిస్థితులను అభివృద్ధి చేయడం ఎంతో అవసరమన్నారు.టెక్నాలజీకి అనుగుణంగా మన నైపున్యాలను వృద్ధి చేసుకోవడం నిరంతరం జరగాలన్నారు. నేడు డిగ్రీలు కొలమానం కావని, నైపుణ్యాలు కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు.నిరంతర అభ్యాసకులుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. నేటి తరానికి నిజమైన సంపదగా జ్ఞానం నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి విశ్వసిస్తూ నవ్య ఆలోచనలతో పనిచేసే విశ్వవిద్యాలయాలకు ఎంతో సహకారం అందిస్తున్నారన్నారు. విలవులను నిలుపుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. మనచుట్టూ ఉన్న సమస్యలే మనకు అవకాశాలు సృష్టిస్తాయని, వీటినే పరిశోధన అంశాలుగా మార్చుకోవాలని సూచించారు. ఏయూలో ఏర్పాటవుతున్న ఇంటిగ్రేటెడ్ స్టార్టప్ వ్యవస్థ దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలుస్తుందన్నారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ మానవ జీవితంలో డిజైన్ థింకింగ్ భాగంగా మారిపోతోందన్నారు. ఆవిష్కరణల వెనుక అనేక సవాళ్లు ఉంటాయన్నారు. సమస్యను అర్థం చేసుకుంటే పరిష్కారాన్ని అన్వేషించడం సులభమవుతుందన్నారు.

ఈఎస్ఎస్ ఈఎన్ఎన్ టెక్ సొల్యూషన్స్ ఫౌండర్ డైరెక్టర్ సాయిరాం బొల్లాప్రగడ మాట్లాడుతూ వాస్తవిక సమాజ సమస్యలకు పరిష్కారాలను చూపడం ఎంతో అవసరమన్నారు. డిజైన్ థింకింగ్ ప్రాధాన్యత వివరించారు. ది టెక్ ఇంటర్న్ సంస్థ డైరెక్టర్ మహేష్ రఖేజ మాట్లాడుతూ సాంకేతికలు శరవేగంగా మార్పు చెందుతున్న నేపథ్యంలో యువత ఒక సందిగ్ధతకు లోనవుతున్నారన్నారు.

సదస్సులో ఇస్రో శాస్త్రవేత్త మూర్తి రేమెళ్ల, ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఏయూ ఆహబ్ సిఈఓ రవి ఈశ్వరపు, రవి సరిపల్లి తదితరులు ప్రసంగించారు. అనంతరం సదస్సు ప్రత్యేక సంచికను డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్ వై.శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

సదస్సులో ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం నిర్వహించకండి

## - జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించరాదని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మూడు, నాలుగు జోనల్ పరిధిలోని జగదాంబ జంక్షన్, పూర్ణ మార్కెట్, ప్రధాన రోడ్డు, పాత పోస్ట్ ఆఫీస్, పోర్టు రోడ్డు, పాత మున్సిపల్ ఆఫీస్, ఫిషింగ్ హార్బర్, సత్యం జంక్షన్, హెచ్.బి.కాలనీ, వెంకోజిపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ నిర్వహణపై నిర్లక్ష్యం వహించరాదని ప్రతీ ప్రాంతంలో వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, ముఖ్యంగా ఫిషింగ్ ఆర్బర్ ప్రాంతంలో చెత్త ఎక్కువగా ఉందని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే చెత్త తొలగించాలని ఆదేశించారు. ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో చెత్త ఎక్కువగా పడుతున్నందున ఆ ప్రాంతంలో డంపర్ బిన్ లు ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ను ఆదేశించారు. త్వరలో స్వచ్ఛ సర్వేక్షన్–2023 బృందం రానున్న దృశ్య ప్రతీ ప్రాంతం శుభ్రంగా కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇరుకుగా ఉన్న గల్లీ ప్రాంతంలో కాలువలలోని వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఇంటింటికి చెత్త తరలించే వాహనాలు వస్తున్న ఇంకా చెత్త రోడ్డుపై ఎందుకు పడుతుందని ఆరా తీశారు. చెత్త రోడ్డుపై వేయకుండా చెత్త తరలించే వాహనానికి అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సత్యం జంక్షన్ నుండి హెచ్.బి. కాలనీ మీదుగా వెంకోజిపాలెం వరకు 80 అడుగుల రోడ్డును అభివృద్ధి పరిచేందుకు జివిఎంసి ప్రధాన ఇంజనీరు, పట్టణ పరిణాళిక అధికారులతో కలసి పరిశీలించారు.

ఈ పర్యటనలో జివిఎంసి ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ శివప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు, ఇతర ప్రజా ఆరోగ్యపు అధికారులు, వార్డ్ సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన పెనుప్రమాదం

లింక్‌ను వేరు చేసి, రైలును ముందుకు తీసుకెళ్లారు. రైల్వే అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

రైలులో 1500 మంది ప్రయాణికులున్నారు...

ఈ రైలులో దాదాపు 1500 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదంపై రైల్వే అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఫలక్ నుమా ఎక్స్‌ప్రెస్ రైలు గంటకు 80 నుండి 100 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. భువనగిరి సమీపంలో రైలు వేగాన్ని తగ్గించడంతో మంటలను గుర్తించారు. ఈ రైలులోని ఎస్3, ఎస్4, ఎస్5, ఎస్6 కోచ్‌లు దగ్ధమైనట్లు సమాచారం. ఘటనా స్థలానికి చేరుకున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్... ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ వెంటనే ఘటనాస్థలికి చేరుకొని పరిశీలన చేపట్టారు. ఫలక్‌నుమా ఎక్స్ ప్రెస్ హరా నుంచి సికింద్రాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మరో గంటలో ప్రయాణికులు గమ్యస్థానానికి చేరుకుంటారనగా ఈ ప్రమాదం జరిగింది. మంటలు ఇతర బోగీలకు వ్యాపించే చోట బోగీల మధ్య ఉన్న లింక్‌ను తొలగించారు. దీంతో ఇతర బోగీలకు మంటలు వ్యాపించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ప్రమాదం కారణంగా ఈ మార్గంలో వెళ్లే పలు రైళ్లకు అంతరాయం ఏర్పడింది.

# 87వ వార్డులో పలు సమస్యల పరిష్కారానికి వినతి



గాజువాక (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 87 వ వార్డు పరిధిలో ఉన్న సమస్యలు, కణితి కాలనీ కళింగ వీధిలో ఉన్న పలు సమస్యలపై వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో శాసనసభ్యులకు తిప్పల నాగిరెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వార్డు పరిధిలో యుజిడి అవుట్లెట్ ఏర్పాటు చేయాలని, కళింగ వీధిలో ఉన్న పార్కులో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ షెడ్డు, గాంధీ బొమ్మకు, ఓపెన్ స్లాబ్, గ్రంథాలయం, కాలనీలో ఉన్న అక్కడక్కడ సిసి కాలువలు మరమ్మతులు చేయాలని కోరుతూ వార్డ్ వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు ఆ సమస్య లపై వినతి పత్రం ఇవ్వ డం జరిగింది. శాసన సభ్యులు నాగిరెడ్డి మాట్లాడుతూ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారు లతో మాట్లాడి పనులు జరిగే టట్టు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రగడవేణుబాబు, వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్, సచివాలయం కన్వీనర్ జిల్లా వైస్సార్ సీపీ బీసీ సెల్ కార్యదర్శి దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీనివాస్, మార్పు శేషు, ప్రగడ శంకర్రావు, కె.వి నారాయణ, దాకా సత్తిబాబు, బోండా గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బండారు



పరవాడ, విజయభాను న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్షిత పథకం పి. బోనంగి గ్రామ పంచాయతీలో సర్పంచ్ బండారు కల్పనా రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష పథకం అవగాహన సదస్సు కార్యక్రమాని ఏర్పాటు చేశారు. ఈ యొక్క పథకం ద్వారా కుల దృవీ కరణ పత్రాలు, రాబడి పత్రాలు తాసిల్దార్ కార్యాలయానికి సంబంధించిన కొన్ని ప్రధానమైన ధ్రువపత్రాలను ఉచితంగా అందిస్తారని ఈ పథకం ఎంతో అమోఘమని ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి నాగమణి, మరియు మాజీ ఎంపీటీసీ డెక్క శ్రీనివాసరావు, సచివాలయం కన్వీనర్స్, వాలంటీర్స్ అధికారులు గృహ సారధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ హయాంలో రైల్వే దుర్ఘటనలు



విశాఖపట్నం, విజయ భాను న్యూస్ : ప్రధాని మోడీ హయాంలో రైల్వే దుర్ఘటనలు జోరుగా జరుగుతున్నాయని ఇందుకు ప్రధాని, రైల్వే మంత్రి భాద్యత వహించాలని పీసీసీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు తోట వాసుదేవరావు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 11గంటలకు ఫల్కనుమా ఎక్స్‌ప్రెస్ రైలు 7బోగీలు బొమ్మయిపల్లి దగ్గర అగ్నికి దహన మయ్యాయని భగవంతుని దయవలన ప్రాణ నష్టం జరగలేదన్నారు. అయితే ప్రయాణీకులు ప్రాణ భయంతో కంగారుగా తెచ్చుకున్న సామానులు. లగేజీలు వదిలి బోగీల నుండి దూకేశారని ఇదే ప్రమాదము రాత్రి జరిగినట్లయితే చాలా మంది చనిపోయేవారని తెలిపారు. ఈదుర్ఘటనతో ట్రెయిన్ ఎక్కాలంటే ప్రయాణీకులు బయపడుతున్నారని ఈ సంఘటనపై విచారణ కు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర



సాలూరు విజయభాను న్యూస్ : సాలూరు పట్టణంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఐదు ఆరు సచివాలయం లకు సంబంధించి సురక్ష కార్యక్రమం లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పిడిక రాజన్నదొర. వార్డు ప్రజలను ఉద్దేశించి సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఉందని చెప్పి అక్కడ నుంచి బయలుదేరారు. మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ మాట్లాడుతూ వార్డు ప్రజలను ఉద్దేశించి అర్హులైన వారు సర్టిఫికెట్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంకా ఎవరైనా ఉంటే ఆర్జీలు పెట్టుకోవాలని, పెట్టిన వారికి త్వరగా సర్టిఫికెట్లు ఇవ్వాలని వార్డు ప్రజలు ఉద్దేశించి అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ జరజాపు దీప్తి, సూరిబాబు, కౌన్సిలర్లు రాపాక మాధవరావు, గొర్ల వెంకటరమణ, వార్డు ఇన్చార్జిలు ముసిడిపల్లి కృష్ణ, కార్యకర్తలు, అభిమానులు, మున్సిపల్ కమిషనర్ హెచ్ శంకరరావు, మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో విశాఖపట్నంనకు నేడు కదలిరండి



అక్కయ్యపాలెం, విజయభాను న్యూస్ : రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ న్యాయవాదులను మరియు మేధావులను అంబేడ్కర్ ఆలోచన ఫౌండేషన్ హృదయ పూర్వకముగా ఆహ్వానిస్తుంది. తొమ్మిది ఏళ్లు నిండినసందర్భంగా " దశాబ్ది ఉత్సవాలు 2023 - 2024 " 14 వ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమావేశం " డా : అంబేడ్కర్ భవనం ( బుల్లయ్య కాలేజి దగ్గరలో ) విశాఖ పట్నం లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు జరుగుతుంది - ఈ సదస్సు కు ఎ. ఏ. యాఫ్. స్టేట్ కన్వీనర్ మరియు స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ సీనియర్ న్యాయవాది బైపా అరుణ్ కుమార్, ఎ. ఏ. యాఫ్. చైర్మన్ మరియు న్యాయవాది పినిపే వెంకట రామకృష్ణ అధ్యక్షతన జరుగుతుందని ప్రముఖ న్యాయవాది జె. సి. రామ కృష్ణ తన జె. సి. ఆర్. లా చాంబర్స్ నుండి స్థానిక విలేఖర్లు కు తెలిపారు. 2024 నాటికి ఆంధ్ర ప్రదేశ్ లో ఒక మార్పు కోసం... అన్ని రంగాలలో ఉన్నా %ాజ ాు% లైన మేధావులు కలసి కట్టుగా పనిచేయాడానికి జూలై 8 న ఛలో విశాఖ పట్నం రావాలని దళిత గిరిజన సామాజిక వర్గాలకు చెందిన మాజీ న్యాయ మూర్తులు మరియు మాజీ గ్రూప్ ఏఅధికారులైనఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ వంటి రిటైర్డు అధికారులు మరియు ప్రముఖ డాక్టర్లు మరియు దళిత క్రైస్తవ సంఘాల నాయకులు మరియు ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్నా ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులు మరియు దళిత గిరిజన నాయకులు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో రిటైర్డు అయిన ఉన్నత స్థాయి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు మరియు మాజీ ఎంపీ, ఎమ్మెల్యే లు హాజరు అవుతారని తెలిపారు.

జుడిషరీ లో మాజీ న్యాయమూర్తులు మరియు గ్రూప్ "ఎ" అధికారులు అయిన - ఐ ఎ యస్ , ఐ పి యస్, ఐ ఆర్ యస్ , ఐ ఎఫ్ యస్ ,ఐ ఐ యస్ , ఇలా సివిల్ సర్వీసెస్ మాజీ అధికారులు మరియు విద్య వైద్య రంగంలో ప్రముఖులు ముఖ్యముగా డాక్టర్స్ మరియు జర్నలిజం లో ఉన్నా జర్నలిస్టులు మరియు దళిత క్రిస్టియన్లు లో ఉన్నా నాయకులు మరియు నిరంతరం ఉద్యమాలు చేస్తున్న దళిత గిరిజన లీడర్స్, అన్ని రంగాలలో ఉన్నా మేదవులందరు హాజరు కావాలని తెలిపారు.

# మాజీ ఎంపీటీసీ డెక్క పై సస్పెన్షన్ ఎత్తివేత



పరవాడ (విజయభాను న్యూస్) : 28/06/2023 న పరవాడ మండలం పాయకరావు బొనంగి కి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు డెక్క శ్రీనివాసరావును వైసిపి పార్టీ నుండి సస్పెండ్ చేసిన విషయం విదితమే. అయితే శుక్రవారము పరవాడ మండల వైసిపి ఆఫీస్ లోపార్టీ పెద్దలను డెక్క శ్రీనివాస రావు కలిసి జరిగిన పరిణామాలకు వివరణ ఇచ్చి విచారం వ్యక్తం చేసి భవిష్యత్తు లో ఇటువంటి పరిణామాలు జరగకుండా చూసు కుంటానని పార్టీ పెద్దలకు చెప్పడం జరిగింది. ఈ విషయమై ఆయన వివరణ కు సంతృప్తి చెందిన అధిష్టానం పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదేశాల మేరకు ఆయనపై వున్న సస్పెన్షన్ ను ఎత్తి వేయడం జరిగింది అని తెలియచేస్తూ ఆయన సేవలను వైసిపి పార్టీ అభివృద్ధి కి ఉపయోగించవలసిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో వైసీపీ సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ కోనరామారావు, మండల జేసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు..

# డివియంసి లో సమస్యలు పునరావృతం కాకూడదు

## జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, విజయభాను న్యూస్ : డివిఎంసిలో సభ్యులు లేవనెత్తిన పలు సమస్యలకు మోక్షం కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. జిల్లాలో ప్రతి మండలంలో పౌర హక్కుల దినోత్సవం తప్పక నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ హక్కుల బాధితులకు నష్టపరిహారం పూర్తిగా చెల్లించినందుకు సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. అనకాపల్లి మండలం సంపతిపురం, కసింకోట మండలం వెదురుపర్తి, రోలుగుంట మండలం కొంతలం గ్రామం, గొలుగొండ మండలం కుమారపురం గ్రామం, హౌసింగ్ ఏఈ కి కారుణ్య నియామకాలు తదితర విషయాలపై సభ్యులు యమ్ అప్పలరాజు సమస్యలు తెలియజేస్తూ కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వం తరపున అనకాపల్లి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు సహకరించాలని సభ్యులు విజ్ఞప్తిని ఆయన ఆమోదించారు. అనంతరం కలెక్టర్ లీగల్ ఒపీనియన్ అంశాలను తక్షణం పూర్తి చేయాలన్నారు. కుల ధృవీకరణ పత్రాల పై వచ్చిన చార్జిషీట్లను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో పోలీసు సూపరింటెండెంట్ మురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డిఆర్ఓ వెంకటరమణ, అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం, డీఎస్పీలు మహేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు మార్తి. అప్పలరాజు, రేబాక. మధు బాబు, కే.అప్పారావు,ఎం. ఈశ్వరరావు, జి మరియమ్మ, డిపిఓ శిరీష రాణి, హార్టికల్చర్ ఏడి ప్రభాకర్ రావు, డిఐపిఆర్ఓ ఇంద్రావతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కె.వి. రమణ, బి. అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం



ఆనందపురం. : విజయభాను న్యూస్ : ఆనందపురం మండలం వేములవలస పంచాయతీ లో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మొదలు పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం భీమిలి నియోజకవర్గంలో గ్రామ గ్రామీన వార్డు లలో నాయకులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పర్యటిస్తూ వారి సమస్యలు అవసరతలు తెలుసుకుని సత్వర పరిష్కారం చేస్తున్నారని అందులో భాగంగా 11 రకాల సర్టిఫికేట్ లు అందిస్తున్నారని దీని వలన సత్వర పరిష్కారం జరుగుతుందని ఇదే ఆనందపురం మండలం లో సంక్షేమం అభివృద్ధి క్రింద వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని గత ప్రభు త్వాలు లలో వేముల వలస లో ఉన్న పేదలకు ఇళ్ళు పట్టాలు ఇవ్వకపోగా వైసిపి ప్రభుత్వం లో జగనన్న కోలనీలు నిర్మాణాలకి పట్టాలు పంపిణీ చేస్తే ప్రతిపక్షం పేదలకు ఇళ్ళ ఇవ్వనీయకుండా కోర్టు లో కేసు వేస్తే దానిపై పోరాడి గెలిచి పేదలందరకి విలు వైన ఇళ్ళు ముఖ్యమంత్రి జగన్ తోడ్పాటు తో అందివ్వడం జరిగిందని మాది పేదలకు మంచి చేసే ప్రభుత్వం అని గత ప్రభుత్వం చదువులు కేవలం ధనవంతుల కోసం పని చేస్తే మన ప్రభుత్వం లో జగనన్న మాత్రం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సంక్షేమ పథకాలతో సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ప్రజలంతా వైసిపి ప్రభుత్వం వైపే ఉన్నారని మళ్ళీ వైసిపి ప్రభుత్వం అదికారం చేపట్టడం ఖాయమని అన్నారు అనంతరం అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండలం వైసిపి నాయకులు సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికే కూలిపోయిన రక్షణ గోడ

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : భీమిలి మండలం ,టి. నగరపాలెం గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామం కొండ వాలు ప్రాంతంలో రాత్రి కురిసిన వర్షానికి పొట్నూరు రామారావు ఇంటి దగ్గర నుంచి పొట్నూరు అచ్చన్న ఇంటి వరకు ఉన్న రక్షణ గోడ కూలిపోయిందనీ గ్రామ ప్రజలు తెలిపారు. అయితే ఎంపిపి వాసురాజు టి.నగరపాలెము పర్యటన చేసినప్పుడు రక్షణ గోడ గురించి గ్రామస్తులు ఎంపీపీ తో మాట్లాడినపుడు, ఆయన ఎంపిపి నిధులు నుంచి రక్షణ గోడ నిర్మాణం చేపడతారని చెప్పారు. కానీ ఇంతవరకు ఆ నిర్మాణం చేపట్టలేదనీ వాపోయారు. చిన్ వర్షానికే ఈవిధంగా రక్షణ గోడ నిర్మాణం కూలి పోతే రాబాయే వర్షాకాలానికి ఆ ప్రాంతంలో ఇంకా ఏవిధంగా ఉంటుందో తలచుకుని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు..

అందువల్ల పంచాయతీ పాలకవర్గం, మండల అధికారులు ఈ రక్షణ గోడ నిర్మాణాన్ని చేపడతారని త్వరగా అక్కడ నిర్వాసితులు కోరుకుంటున్నారు.

# విజయభాను సంపాదకీయం

## ముంచుకొచ్చిన ప్లాస్టిక్ మహమ్మారి

నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం విడదీయలేని స్థాయికి చేరుకున్నది. ప్రతి నిత్యం మనకు నిత్యావసరాలైన కూరగాయలకు, కిరాణా సామాన్లకు, ఫ్యాన్సీ వస్తువులకూ మందులకు, ఎలక్ట్రానిక్స్ వస్తువులకు కూడా ప్లాస్టిక్ బ్యాగుల వాడడం మనకు అలవాటైపోయింది. తెలీకుండానే మన పరి సరాలు, భూమి, పర్యావరణం, ఆరోగ్యాలను తీవ్రంగా నష్టపరచుకుంటున్నాం. ఈ నేపథ్యంలో ముందుగా పర్యావరణాన్నీ, ప్రజారోగ్యాన్నీ తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ప్లాస్టిక్ మహమ్మారి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం.

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి నిమిషానికి 20 లక్షల ప్లాస్టిక్ బ్యాగులు వినియోగించబడుతున్నాయి. 2. మన దేశంలో ప్రతి పౌరుడు సగటున ఒక్క సంవత్సరకాలంలో 11 కేజీల ప్లాస్టిక్ (బ్యాగులు, బాటిల్స్, స్ట్రా వంటివి) వాడటం జరుగుతున్నది. 3. ప్లాస్టిక్ బాటిల్స్ భూమిలో కరిగిపోవడానికి 450 ఏళ్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులు కరిగిపోవడానికి వెయ్యి సంవత్సరాలు పడుతుంది. 4. మొత్తం ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్‌లో కేవలం 9 శాతం మాత్రమే రీసైకిల్ చేయబడుతున్నది. 5. దాదాపుగా 14 ప్లాస్టిక్ బ్యాగుల ఉత్పత్తికి అవసరమయ్యే పెట్రోలియం నుండి ఒక మైలు దూరం వాహనం నడపటానికి అవసరమయ్యే గ్యాసును ఉత్పత్తి చేయవచ్చు. 6. ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పక్షులు, చేపలు, జంతువులు ప్లాస్టిక్ వల్ల చనిపోతున్నాయి. అంతరించిపోతున్న ప్రాణుల్లో దాదాపు 700 జాతులు ప్లాస్టిక్ వల్ల ప్రభావితమైనట్లు గుర్తించారు. 7. మనం తినే జలచరాల్లో (చేపలు, రొయ్యలు వంటివి) మైక్రోప్లాస్టిక్ అవశేషాలు ఉంటున్నట్లు శాస్త్రజ్ఞుల పరిశోధనల్లో ఇప్పటికే వెల్లడైంది. 8. ప్లాస్టిక్ కాల్చినప్పుడు విడుదలయ్యే డయాక్సిన్స్, ఫ్యూరాన్స్, మెర్క్యూరి, పాలిక్లోరినేటెడ్ బైఫినైల్స్, పాలిసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్స్ వంటి హానికరమైన రసాయనాలు మానవ ఆరోగ్యాన్నీ, మనం నివసించే భూమినీ, తాగే నీటిని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. 9. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను పోసి కాల్చడం మూలంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా 20 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉత్పత్తి అవుతోంది. దీని ఫలితంగా 60 లక్షల మంది మరణిస్తున్నారని తెలుస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో కాల్చడం వల్ల దగ్గు, ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయి. మనం తినే ఆహారం, తాగే నీటిలో సూక్ష్మ స్థాయిలో ఉంటున్న ప్లాస్టిక్ పాలిమర్ అవశేషాల వలన క్యాన్సర్, చర్మవ్యాధులు, హార్మోన్లకు సంబంధించిన వ్యాధులు, సంతానలేమి, గుండెపోటు వంటి వ్యాధులు సోకుతున్నాయి. 10. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఉల్లాసంగా, ఆహ్లాదంగా గడపడానికి సందర్శించే సముద్ర తీరాలలో (బీచ్‌లలో) పడవేసే వ్యర్థ పదార్థాలలో 73 శాతం ప్లాస్టిక్ ఉంటున్నది. 11. ప్లాస్టిక్ బ్యాగులు, బాటిల్స్ వంటి ఉత్పత్తుల నుండి విడుదలయ్యే వ్యర్థాలతో కలుషితమైన సముద్ర జలాల వలన సముద్రంలో విస్తారంగా ఉండి, ప్రపంచంలో పదిశాతం ఆక్సిజన్‌ను కిరణజన్య సంయోగక క్రియ ద్వారా అందిస్తున్న ప్రోక్లోరోకోకస్ అనబడే బ్యాక్టీరియా తీవ్రంగా దెబ్బ తింటున్నట్లు శాస్త్రజ్ఞులు గుర్తించారు. 12. శాస్త్రజ్ఞుల అధ్యయనం ప్రకారం 2050 సంవత్సరం నాటికి సముద్రాలలో చేపల కంటే ప్లాస్టిక్ పరిమాణం ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతానికి నదుల్లోనూ, సముద్రాల్లోనూ మన ఆహారం నిమిత్తం సేకరించే చేపల్లో ప్రతి మూడు చేపలలో ఒక్క చేప ప్లాస్టిక్ అవశేషాలు కల్గిఉన్నట్లు తెలుస్తోంది. 13. నేడు ప్రపంచ వ్యాప్తంగా సగటు మనిషి తినే ఆహారంలో ఒక వారానికి 5 గ్రాముల మైక్రోప్లాస్టిక్స్ కణాలను తింటున్నట్లు శాస్త్రజ్ఞుల అంచనా. 14. ప్రపంచ వ్యాప్తంగా 1974 సంవత్సరం నాటికి ప్లాస్టిక్ తలసరి వినియోగం 2 కేజీలు ఉండగా 2021 నాటికి 43 కేజీలకు చేరుకున్నది. ఈ వినియోగం నానాటికీ ఆందోళనకరంగా పెరుగుతున్నది. 2060 నాటికి ప్లాస్టిక్ తలసరి వినియోగం 123 కేజీలకు చేరనున్నట్లు అంచనా.

ఇంత ప్రమాదకరంగా పరిణమించి గాలి, నీరు, నేల, మానవ ఆరోగ్యాలను కబళిస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వాల స్థాయిలోనే కాకుండా ప్రజలందరూ వ్యక్తిగత స్థాయిలో దీని ప్రాధాన్యతను అర్థం చేసుకుని సరైన దృక్పథంతో స్పందించకపోతే రానున్న తరాలకు మనం మిగిల్చేది క్యాన్సర్లు, ఆస్తమా, గుండెపోటు వంటి అనారోగ్యమూ, కలుషితమైన నేల, నీరు, గాలి మాత్రమే. రామేశ్వరం పోయినా శనీశ్వరం వదలదన్న సామెతలాగా మన దృక్పథం మార్చుకోకపోతే భూమిని వదిలి చంద్ర మండలం పోయినా మనకు తిప్పలు తప్పవు.

## గ్రీన్‌కార్డుల దరఖాస్తుదారుల్లో కొత్త ఆశలు రేపేలా.. అమెరికా సిఫార్సులు

ఎన్నో ఏళ్లుగా గ్రీన్‌కార్డు కోసం ఎదురు చూస్తున్న ఇండో-అమెరికన్లలో ఆశలు రేపే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కుటుంబ సభ్యులు, ఉద్యోగాల కేటగిరిలో 1992 నుంచి నిరుపయోగంగా ఉన్న గ్రీన్‌కార్డులను స్వాధీనం చేసుకోవాలని.. ఆసియా అమెరికన్లు, హవాయిన్లు, పసిఫిక్ ద్వీపాలపై అమెరిక అధ్యక్షుడు జో బైడెన్‌కు సలహాదారుగా వ్యవహరిస్తున్న అజయ్ భుటోరియా సూచించారు. ఫలితంగా 1992-2022 వరకు జారీ చేసిన 2,30,000 ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డులను స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతోపాటు ఏటా ఈ కేటగిరిలో జారీ చేసే 1,40,000 లక్షల కార్డులతో పాటు.. స్వాధీనం చేసుకొన్న వాటిల్లో కొన్నింటిని ప్రాసెస్ చేస్తారు. "నిరుపయోగంగా ఉన్న గ్రీన్‌కార్డుల స్వాధీనం భవిష్యత్తులో ఈ కార్డుల వృథాను తగ్గిస్తుంది" అని అజయ్ పేర్కొన్నారు. గ్రీన్‌కార్డు దరఖాస్తుల్లో ప్రాసెసింగ్ జాప్యాన్ని పరిష్కరిస్తుందన్నారు. దీంతోపాటు ఎన్నో ఏళ్లుగా గ్రీన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్నవారికి ఉపశమనం లభిస్తుందన్నారు.

ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కుటుంబాలు, ఉద్యోగాల కోసం ఏటా కొన్ని ఇమ్మిగ్రెంట్ వీసాలు జారీ చేయడానికి కాంగ్రెస్ అనుమతులు జారీ చేసింది. కానీ, బ్యూరోక్రసీ జాప్యం కారణంగా వీటిల్లో కొన్ని అందుబాటులో ఉన్న గ్రీన్‌కార్డులను ఉపయోగించుకోలేకపోతున్నాయి. ఫలితంగా అవి నిరుపయోగంగా ఉన్న గ్రీన్‌కార్డుల జాబితాలో చేరుతున్నాయని అజయ్ వివరించారు. దీనికి ఆయన రెండు పరిష్కారాలను సూచించారు.

# మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ

## అసోసియేషన్ అధ్యక్షుడిగా సనపల ప్రసన్న కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక




మాధవధార(విజయభాను న్యూస్) : మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్. అధ్యక్షులుగా సనపల ప్రసన్నకుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాధవదారలో గల మాధవస్వామి దేవాలయం ప్రాంగణం లో లోగోను మాధవధార జర్నలిస్టులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సీపాన ప్రసాద్, గొండు అచ్యుతరావు, సనపల చిన్నబాబు, కిల్లి ప్రకాష్ రావు, సనపల మాధవరావు, సనపల హరిబాబు, ప్రగడ ప్రసాదరావు, నర్సింగరావు ,బాలకృష్ణ. శేఖర్, ఉమారాణి, పద్మజ, యాసీన్, బి.సంతోష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజలకు బతుకుబాట

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



మాడుగుల (విజయభాను న్యూస్) : ఒమ్మాలి సచివాల యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు. సీయం జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు సామాన్య ప్రజల బతుకులకు బాటలు చూపిస్తున్నాయని ఆయన అన్నారు. గ్రామంలో పర్యటించిన మంత్రి గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ పథకాల వివరించారు, తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబందిత అధికారుల చేత పరిష్కారం చేయించారు. గ్రామంలో భర్త చనిపోయి ఆరు సంవత్స రాల నుండి పింఛను అందుకోలేకపోతున్న మహిళా సమస్యను గుర్తించి వెనువెంటనే సమస్యను పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు.

సచివాలయం పరిధిలోని ప్రజలకు 20 రకాలైన సంక్షేమ పథకాల ద్వారా 15,31,57,908 కోట్ల రూపా యల లబ్ధి చేకూర్చమని వివరించారు. అదేవిధంగా 101 మంది లబ్ధిదారులకు 1.81 కోట్ల రూపాయలతో జగనన్న ఇల్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. సుమారు 2 కోట్ల పైచిలుకు ఖర్చుతో ప్రతి ఇంటికి పైపు లైనవేసి కుళాయిల ద్వారా మంచి నీటిని అందించేందుకు సకాలం సిద్ధం చేశామని తెలిపారు. సి.సి రోడ్డు, డ్రైనేజ్ మరమత్తులు కొరకు ?20 లక్షల రూపాయలు మంజూరు చేశారు. బొద్దపు కల్లల నుండి పంటపొలాలకు వెళ్ళే ఒమ్మాలి రేవు దగ్గర దారి మార్గాన్ని పరిశీలిం చారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 17.66 లక్షల రూపాయలతోను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 47.58 లక్షల రూపాయలతోను చేపట్టిన నాడు -నేడు అభివృద్ధి పనుల శిలాఫలకన్నీ ఆవిష్కరించారు. గ్రామంలో అనం తరం విద్యార్థిని విధ్యార్ధులతో మాట్లాడుతూ అందరం సాదారణ కుటుంబాలకు చెందినవారమని ఇష్ట పడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలనివ హిత బోధ చేసి , పాఠశాల అవరణలో మొక్కను నాటారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి చిన్నారులతో కాలక్షేపం చేశారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి వారిని ఆశీర్వదించారు. ప్రభుత్వ పరంగా ప్రతి దశలోని అండగా ఉంటామని సీయం జగన్ వివరించమన్నారని వారితో అన్నారు. చిన్నారులు అన్నప్రాశన చేయించారు. స్థానిక నాయకులతో కలిసి భారతరత్న బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ,ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎంపిడిఒ మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తది తరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జగనన్న సురక్ష తో ఎన్నో సేవలు

### చొక్కాకుల వెంకటరావు




చింతపల్లి (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శుక్రవారం పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండలం లోతుగడ్డ మరియు చౌడపల్లి పంచాయతీలలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యులు కె భాగ్యలక్ష్మి తో కలసి పాడేరు నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా చొక్కాకాకుల వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష ప్రోగ్రాం ద్వారా అర్హులైన లబ్ధిదారులందరకు రక రకాల సేవా కార్యక్రమాలు యూజర్ చార్జీలు లేకుండా లబ్ధిదారులందరికీ ధ్రువపత్రాలు ఇచ్చే కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, జే సి ఎస్ కన్వీనర్లు గృహసారథులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

# "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం"లో 19 పిర్యాదులు...

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ఎనిమిది జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంలో పిర్యాదులు అధికంగా వస్తున్న నేపద్యంలో జివిఎంసి కమీషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ టౌన్ ప్లానింగ్ పిర్యాదుల కోసం ప్రతి శు క్రవారం ప్రత్యేకంగా "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడంలో భాగంగా అధికంగా పట్టణ ప్రణాళిక విభాగపు ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత ఆధ్వర్యంలో "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో 1 వ జోన్ కు (01), 2 వ జోన్ కు (03), 3 వ జోన్ కు (04), 4 వ జోన్(01), 5 వ జోన్ కు (07) , 8 వ జోన్(03), మొత్తం 19 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అందిన ఫిర్యాదులను కమిషనర్ సూచనల మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ఎనిమిది జోన్లలో ఎలాంటి అనధికార నిర్మాణాలు జరుగుతున్నా, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్ధాలపై, టౌన్ ప్లానింగ్ విభాగంపై ఎలాంటి పిర్యాదుల గురించి తెలియ జేయాలన్నా, జివిఎంసిలో ఉన్న టోల్ ఫ్రీ ఫోన్ నంబర్: 18004250009కు ఫోన్ చేసి నేరుగా తమ సమస్యను తెలియజేయవచ్చు మరియు జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "వాట్సాప్ నంబర్: 8187897569" కు వారి యొక్క మొబైల్ నుండి తమ పిర్యాదులను పూర్తి వివరములతో అనగా పేరు, డోర్ నెంబర్, వార్డ్ నెంబర్, చిరునామా మరియు సమస్య యొక్క వివరములను వాట్సాప్ పంపిన యెడల వాటిని సంబందిత జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ద్వారా పై అధికారులకు నివేదించి, ఆ సమస్య పై సత్వర చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి పద్మజ, ఎసిపి లు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2వేల నోట్ల మార్పిడి ఘటన.. లోతుగా దర్యాప్తు చేస్తున్నాం: సీపీ

విశాఖలో రూ.2వేల నోట్లు మార్పిడి కేసు వివరాలను సీపీ త్రివిక్రమవర్మ మీడియాకు వెల్లడించారు.




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : విశాఖలో రూ.2వేల నోట్ల మార్పిడి ముఠా వద్ద డబ్బు కాజేసిన ఏఆర్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత సహా మరో ఇద్దరు హోం గార్డులను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సీపీ త్రివిక్రమవర్మ మీడియాకు వెల్లడించారు. "విశ్రాంత నావెల్ అధికారులు కొల్లి శ్రీను, శ్రీధర్ తమ వద్దనున్న రూ.2 వేల నోట్లు మార్చుకునేందుకు సూరిబాబు అనే మధ్యవర్తిని ఆశ్రయించారు. రూ.90 లక్షల విలువైన రూ.500నోట్లు ఇస్తే.. రూ.కోటి విలువైన రూ.2000 నోట్లు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే, నగదు మార్పిడిలో ఇబ్బంది రాకుండా ఉండేందుకు సూరిబాబు.. ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత వద్ద హోం గార్డులుగా పని చేస్తున్న శ్యామ్ సుందర్, శ్రీనులను ఆశ్రయించారు" అని సీపీ తెలిపారు.

ఆ తర్వాతే కథ అడ్డం తిరిగింది. హోంగార్డులు సూరిబాబునే బెదిరించి.. రూ.10 లక్షల ఒప్పందాన్ని రూ.20 లక్షలకు తీసుకెళ్లారు. ఆ మొత్తాన్ని స్వర్ణలత సహా అందరూ పంచుకున్నారు. విషయం తెలుసుకున్న కొల్లి శ్రీను, శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. "ఒప్పందం కుదిరాక, స్వర్ణలత డ్రైవర్లు శ్యామ్‌సుందర్, శ్రీను కలిసి సూరిని కొట్టారు. టాస్క్‌ఫోర్స్‌కు చెబితే మొత్తం సొమ్ము పోతుందని బెదిరించారు. కమీషన్ ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులు డీసీపీని కలిసి ఫిర్యాదు చేయడంతో వ్యవహారం బయటపడింది. సూరిని ఏ1గా చేర్చాం. సీఐ స్వర్ణలతను ఏ4గా కేసు నమోదు చేశాం. మరింత లోతుగా దర్యాప్తు జరుగుతోంది" అని సీపీ వెల్లడించారు. సెప్టెంబరు నెలాఖరు వరకు నోట్లు మార్చుకునే అవకాశం ఉన్నట్లు సీపీ త్రివిక్రమ వర్మ గుర్తు చేశారు. దయచేసి మధ్యవర్తుల మాట నమ్మవద్దని కోరారు.

# సత్యదేవుని సన్నిధిలో అపోలో సంస్థ ఆధ్వర్యంలో 24 గంటలు వైద్య సేవలు



అన్నవరం, విజయభాను న్యూస్ : .కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో అపోలో సంస్థ నందు గల "బిలియన్ హార్ట్స్ బీటింగ్ న్యూ ఢిల్లీ" వారు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం కొండపైన ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు అందించుటకు గాను 24%ఇ% 7 పనిచేయు విధముగా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి సదరు హెల్త్ సెంటర్ నందు అవసరమైన మందులు ఉచితంగా సరఫరా చేయుటకు గాను అంగీకారం తెలుపుతూ దేవస్థానం నుండి మెమోరాండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్ ఒప్పందం జరిగింది. సదరు మెమోరాండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్ కాపీ ను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్ కు బిలియన్ హార్ట్స్ బీటింగ్ ఫౌండేషన్ న్యూ ఢిల్లీ హెడ్ ఆఫ్ ఆపరేషన్ అధినేత్రి శ్రీమతి సుధా జిజారియా అందజేసి సదరు హెల్త్ సెంటర్ నందు అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఈవో ఆజాద్ అభినందించారు.

# వైఎస్ఆర్టీఎఫ్ రాష్ట్ర కమిటీ లోకి జిల్లాలో ఇద్దరికి చోటు..

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్సా రమణ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి బోడ పాల్ క్రిస్టోఫర్ లకు అభినందనలు తెలిపిన ఉమ్మడి జిల్లాల వైయస్సార్ టీఎఫ్ అధ్యక్షులు నక్క...**

**- అంకిత భావంతో పనిచేస్తా... రాష్ట్ర కార్యదర్శి పాల్ క్రిస్టఫర్..**



కాకినాడ, విజయభాను న్యూస్ : ఆంధ్రప్రదేశ్ వై ఎస్ ఆర్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపి వై ఎస్ ఆర్ టి ఎఫ్ )రాష్ట్ర కార్యవర్గం లో కాకినాడ జిల్లా కు చెందిన ఇద్దరికి చోటు దక్కింది. తాడేపల్లిలో ని వై సి పి కేంద్ర కార్యాలయం లో అనుబంధ సంఘాల అధ్యక్షులు వి. విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వై ఎస్ ఆర్ టి ఎఫ్ రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగింది. కాకినాడ జిల్లా కు చెందిన కస్సా వెంకట రమణ మూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ను, రాష్ట్ర కార్యదర్శి గా బోడ పాల్ క్రిస్టోపర్ ను ఎన్నుకున్నారు. రమణమూర్తి, క్రిస్టోపర్ నియామకం పట్ల జిల్లా అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి గోపీ కృష్ణ తోపాటు కె జయరాజ్, కె. ఎస్ ఎన్, బెంజాన్సన్, బి శ్రీకాంత్, పి శరత్ చంద్ర హర్ష వ్యక్తం చేసి పత్రికా ప్రకటన ద్వారా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పాల్ క్రిస్టఫర్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.మెట్టకూరు వార్డుగల గోపాల్ నగర్ లో డంప్ యార్డ్ నిర్మాణానికి ప్రజల యొక్క వ్యతిరేకత తెలుపుతూఇటీవల ప్రభుత్వం పుదుచేరి ప్రభుత్వం మెట్టుకూరు వార్డులో గోపాల్ నగర్ లొ డంప్ యార్డ్ నిర్మించాలని తీసుకున్న నిర్ణయానికి ప్రజలు వ్యతిరేకత తెలుపుతు మెట్టకూరు వార్డు కు సంబంధించిన పలు గ్రామ ప్రజలు పెద్దలు అందరూ కలిసి గాంధీనగర్ లొ శ్రీ శారదా దేవి గుడిలో సమావేశమైనారు గోపాల్ నగర్ లో డంప్ యార్డ్ నిర్మాణం చట్టావిరుద్ధం అని తీవ్రంగా ఖండిస్తున్నారు మెట్టకూరు అన్ని గ్రామాలు విద్యాపరంగాను డ్రింకింగ్ వాటర్ పరంగాను అభివృద్ధి చెందినవి గోపాల్ నగర్ ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ నందు డంప్ యార్డ్ నిర్మాణం జననివాస స్థలాల ప్రక్కన నిర్మించడం వలన ప్రజానీకానికి హానికరమైన జబ్బులు అక్కడ దగ్గర ప్రదేశాలలో కుక్కలు పాములు ఎలుకలు విష సర్పములు పెరిగే అవకాశం ఉంది వాటితో పాటు గ్రద్దలు కొంగలు మొదలకు పక్షుల సంచారం కూడా ఎక్కువగా ఉంటుంది దానివల్ల సబ్స్టేషన్ వైర్ల మీద పడి ఫైర్ జరిగే ప్రమాదం కూడా పొంచి ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా సెంట్రల్ ఇన్స్టిట్యూట్ నవోదయ పండిట్ జవహర్లాల్ హైస్కూలు 150 మీటర్ల చేరువులో ఈ డంప్ యార్డ్ నిర్మించడంతో విద్యార్థినీ విద్యార్థులకు అనేక జబ్బులు రావడం కూడా జరుగుతుంది, అదేవిధంగా ఎన్ హెచ్ 216 , 5 మీటర్ల దగ్గరలో ఇది ఉండటం వలన మినిస్ట్రీ ఆఫ్ ట్రాన్స్పోర్ట్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని ప్రజల అభిప్రాయాన్ నేషనల్ హైవే రూల్స్ కి వ్యతిరేకము ఈ విషయమై ఆర్ఇఓ గారికి మున్సిపల్ కమిషనర్ గారికి యానాం వచ్చిన సిఎస్ గారికి స్థానిక ఎమ్మెల్యే గారికి పలుమార్లు డంప్ యాడ్ నిర్మించకూడదని పలుమర్లు వినతి పత్రంలు సమర్పించుకోవడం జరిగినది, ఐనకాని అక్కడే నిర్మిస్తానంటే మెట్టకూరు గ్రామాలలోని ప్రజలందరూ ఎదుర్కోడానికి సిద్ధంగా వున్నారు.

# ఫ్రైడే డ్రైడే పాటించాలి

**- జోనల్ కమిషనర్ సింహాచలం**



గాజువాక (విజయభాను న్యూస్): జీవీఎంసీ 88వ వార్డు పరిధి దువ్వాడ సెక్టార్ -1 లో శుక్రవారం డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. జోనల్ కమీషనర్ పి సింహాచలం, కార్పొరేటర్ మహాలక్ష్మి నాయడులు పాల్గొని డెంగ్యూ, మలేరియా, తదితర వ్యాధుల నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజ లకు వివరించి ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించా లని కోరారు.

జోన్ ఆరోగ్య వైద్యాధికారి కిరణ్ కుమార్, మలేరియా, శానిటరీ ఇనిస్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ రక్షణకై ఏ త్యాగానికైనా సిద్ధం...

**- ప్రైవేటీకరణ ఆపకపోతే బిజెపిని బంగాళాఖాతంలో కలిపేస్తాం. - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 'విశాఖ ఉక్కు ప్రజలందరి హక్కు' నినాదంతో 32 మంది ప్రాణా త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవడం కోసం ఏ త్యాగానికైనా సిపిఎం పార్టీ సిద్ధంగా ఉన్నదని, ప్రైవేటీకరణ చేస్తున్న బిజెపిని బంగాళా ఖాతంలో ఈ రాష్ట్ర ప్రజానీకం కలిపేస్తారని సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కొరకు జివియంసి గాంధీ విగ్రహం వద్ద సిపిఎం పార్టీ ఉత్తరాంధ్ర 6 జిల్లాల కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు (విశాఖ), కె.లోకనాథం (అనకాపల్లి), పి.అప్పలనర్స(అల్లూరి), టి. సూర్యనారాయణ (విజయనగరం), డి.వెంకటరమణ (మన్యం), డి.గోవిందరావు (శ్రీకాకుళం)లు ఈ రోజు ఉదయం 10గంటల నుండి రేపు ఉదయం 10గంటల వరకు 24 గంటలు నిరహార దీక్షను చేపట్టారు. ఈ దీక్షలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ప్రారంభిస్తూ నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. దానిలో భాగంగానే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను స్ట్రాటజిక్ సేల్ పేరుతో 100% అమ్మకానికి పెట్టిందన్నారు. విశాఖ కార్మిక వర్గం, ప్రజలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు ఐక్యంగా సుమారు 900 రోజుల నుండి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఆందోళన చేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో వుండే వైసిపి, తెలుగుదేశం, జనసేన పార్టీలు ఒక ప్రక్క ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమని చేపుతూనే మరో ప్రక్కన బిజెపితో అంటకాగుతూ నరేంద్రమోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా స్టీల్‌ప్లాంట్ కోసం మాట్లాడటంలేదన్నారు. ఈ అవకాశవాద రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవలసిన బాధ్యత రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరి మీద ఉందన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమం నిర్మిస్తామన్నారు. ఈ దీక్షలో కూర్చున్న వారిని డా? బి.గంగారావు(సిపిఎం 78వ కార్పొరేటర్) శిబిరంలోకి ఆహ్వానించగా, సిపిఎం విశాఖ కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ దీక్షలకు సంఫ్పీభావం తెలుపుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి మాజీ సభ్యులు ఎం.వి.ఎస్. శర్మ, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ, రైటర్స్ అకాడమీ ఛైర్మన్ లీడర్ పత్రిక సంపాదకులు వి.వి. రమణమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, ఆది కవి నన్నయ్య యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ జార్జ్ విక్టర్, ఉత్తరాంధ్రాభివృద్ధి వేదిక కార్యదర్శి ఎ.అజశర్మ, అంబేద్కర్ మోమెరియల్ సోసైటీ అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు కళ్యాణరావు, ప్రభాకరరావు, ఐలు రాష్ట్ర నాయకులు బి.వి.రామాంజ నేయులు, స్టీల్‌ప్లాంట్ యూనియన్ నాయకులు జె.అమోధ్యరామ్ (సిఐటియు), ఎన్.రామచంద్రరావు (ఐఎన్‌టియుసి), విళ్ళా రామ్మోహన్ కుమార్ (టిఎన్‌టియుసి), సురేష్ (సిఎఫ్‌టియుఐ) రమణారెడ్డి (డివిఆర్), కె.శంకరరావు (ఎఐసిటియు), ఐద్వా కార్యదర్శి వై.సత్యవతి, రైతు సంఘం కార్యదర్శి జి.నాయినబాబు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యు.ఎస్. ఎన్.రాజు, సంతోష్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎల్.జె.నాయుడు, వార్వా జిల్లా కార్యదర్శి బి.బి.గణేష్, టిఎన్‌టియుసి జిల్లా అద్యక్షులు నక్కా లక్ష్మణరావు, గిరిజన ఉద్యోగుల సంఘం అద్యక్షులు కె.సత్యనారాయణ, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి మురళీధర్‌లతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల సిఐటియు నాయకులు కె.ఎం.శ్రీనివాసరావు, జి.కోటేశ్వరరావు, అమ్మన్ననాయుడు, సురేష్, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కో-కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు తదితరులు మాట్లాడారు.

**- ఎం.జగ్గునాయుడు. సిపిఐ(ఎం), జిల్లా కార్యదర్శి**

# మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జ్ గా ఈరిగల సంతోష్ కుమార్



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు సుప్రీంకోర్టు న్యాయవాది వి కృష్ణ సరూప్ ఆదేశాల మేరకు రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రముఖ న్యాయవాది జె .సి రామకృష్ణ ఎలమంచిలి నియోజకవర్గ మాలమహానాడు ఇన్చార్జ్‌గా ఈరిగల సంతోష్ కుమార్ కి నియామక పత్రం అందజేసినట్లు శుక్రవారం సంతోష్ తెలిపారు.

ఈ సందర్భంగా...

మాల మహానాడు నియోజక వర్గ ఇన్చార్జ్ గా సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# ప్రజా పునాదితోనే పార్టీ బలోపేతం జెడ్పిటిసి గంగరాజు



అనంతగిని. విజయభాను న్యూస్ : సీపీఎం పార్టీ మరింత బలోపేతం కావాలంటే ప్రజాపునది ఎంతో అవసరమని పార్టీ లక్ష్యాలను సేదించేందుకు సిపిఎం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆ పార్టీ స్థానిక జెడ్పిటిసి దీసరి. గంగరాజు అన్నారు మండలంలోని టోకూరు పంచాయతీ పరిధి బగ్మమరవలస గ్రామంలో నిర్వహించిన సిపిఎం మండల కార్యదర్శి ఎస్. నాగులు ఆధ్వర్యన పార్టీ కార్యకర్తల రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పార్టీ నిర్మాణం స్థితిగతులు కేంద్ర రాష్ట్ర రాజకీయ పార్టీల అసమనతులపై ఆయన పాల్గొని శిక్షణ శిబిరంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సిపిఎం పార్టీ క్షేత్రస్థాయిలో విస్తృతంగా విస్తరించి ప్రజాపునది బలోపేతం చేసేందుకు పార్టీ మరింతపై ఎత్తడుగులు వేస్తుందని ఇప్పటికే అనేక రంగాల కార్మికులు గిరిజన ప్రజలు నెలకొన్న సమస్యలపై దసలవారీగా పోరాటాలు నిర్వహిస్తూ ఆయా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న తరుణంలో పార్టీ బలోపేత దిశంగా ముందడుగు వేస్తుందని అందులో భాగంగానే పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజల సమస్యల పట్ల నిరంతరం గ్రామాల్లో సందర్శించి తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకొని పరిష్కారం మారాయానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మోపుతున్నటువంటి బారలను ఎండగడుతూ అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని అన్నారు ప్రతి ఒక్క కార్యకర్త సమస్యల పట్ల సైనికుడిలా పని చేయవలసిన అవసరం ఉందని ఈ రెండు రోజుల పార్టీనిర్మాణ శిక్షణ కార్యక్రమాలు కార్యకర్తలకు ఎంతో దోహదపడుతుందని తెలపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టోకురు సిపిఎం సర్పంచ్ కిల్లో.మొస్య వేంగడ పంచాయతీ మాజీ సర్పంచ్ సివేరి. కొండలరావు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మోడీ ఆశయాలతో మిల్లెట్ సంవత్సరంగా 2023




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : విశాఖ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షు రాలు ఉమ్మడి సుజాత ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసన్న ముఖ్య అతిథులుగా విశాఖ పట్నం గవర్నర్ బంగ్లా ఎదురుగా ఉన్నటు వంటి మిల్లెట్ టిఫిన్స్ వాసన పోలే రెస్టారెంట్ నడుపుతున్నటు వంటి సుదీర్ ని మహిళా మోర్చా ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల కిషోర్ మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2023వ సంవత్సరాన్ని మిల్లెట్స్ ఇయర్ గా ప్రకటించడంతో దేశవ్యాప్తంగా మిల్లెట్స్ మరియు రైతులను ప్రోత్సహించే క్రమంలో బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈరోజు ఈ హెూటల్ సందర్శించడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో అరకు జిల్లా ఇన్చార్జ్ పరశురామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి దానేష్ మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు రోహిణి భువనేశ్వరి మహిళా మోర్చా జిల్లా నాయకులు పద్మ సుబ్బలక్ష్మి స్పందన మొదలగురు పాల్గొన్నారు

# గొన్న కళాశాల ఉపాధ్యాయును కు బెస్ట్ రీసెర్చ్ అవార్డు

**ఉపాధ్యాయుని సత్కరించిన హేమచంద్ నాయుడు**



పరవాడ (విజయభాను న్యూస్) గొన్న కళాశాల ఉపాధ్యాయునికి బెస్ట్ రీసెర్చ్ అవార్డు స్థానిక గొన్న కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ బి ఓం నమశివాయ ( అసోసియేట్ ప్రొఫెసర్ మరియు హెచ్ ఓ డి )కి ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ మల్టీడిసిప్లినరి రిసెర్చ్ ఇన్ బిజినెస్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ లో బెస్ట్ రీసెర్చెర్అవార్డు పొందారు. ఈ అవార్డు స్టార్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ వారు అందించారు. ఈ సందర్భంగా గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హెమ్ చంద్ నాయుడు డాక్టర్ ఓం నమశివాయను కళాశాల లో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హెమ్ చంద్ నాయుడు మాట్లాడుతూ మా కళాశాల ఉపాధ్యాయునికి ఈ అవార్డు రావడం ఎంతో ఆనందంగా వుందని అన్నారు. ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల కెరియర్ అభివృద్ధి కొరకు కళాశాల యాజ మాన్యం యొక్క సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల ప్రన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి , విభాగ అధిపతులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పసుపుమయంగా మారిన రాజాం నియోజకవర్గం





రాజాం (విజయభాను న్యూస్):రాజాం నియోజకవర్గంలో మాజీ మంత్రి తెదేపా రాజాం నియోజకవర్గం ఇంఛార్జి కోండ్రు మురళీమోహన్ ఆద్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథం బస్సు యాత్ర రాజాం లో శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా రాజాం శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నాయకులతో కలిసి కోండ్రు నిర్వహించారు.అనంతరం బొబ్బిలి రోడ్డులోగల ఆర్సీఎం చర్చి సమీపంలో సభా ప్రాంగణంకు చేరుకొని ప్రజా సమస్యలపై సభాస్థలిలో కోండ్రు ప్రజా సమస్యలపై ప్రసంగించారు.

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలపై ఘాటుగా విమర్శించారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి రాక్షస పాలనను గద్దెదించే వరకు పోరాటం ఆగదని కోండ్రు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గ్రామాభివృద్ధికి కేంద్రం నిధులను దారిని మళ్లించడం తో పాటు గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటి పడ్డాయన్నారు. సీఎం తన అనాలోచిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తున్నారన్నారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం మరియు మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారుచేశారని కోండ్రు వ్యాఖ్యానించారు,రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య పెరిగాయన్నారు, వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో వైఫల్యం అయిందని విమర్శలు ఘుప్పించారు.ఆంధ్రప్రదేశ్ ను సంక్షోభ పరిస్థితిలో కి నెట్టి అప్పుల ఊబిలోకి నెట్టరన్నారు,ఏపి కి 30 వేలకు పైగా భారీ పరిశ్రమలు అని చెప్పి ఉన్నపరిశ్రమలను నిలబెట్టుకోలేక పోతున్నారని రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు మొత్తం పక్క రాష్ట్రాలకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అడ్డగోలుగా నిత్యావసర ధరలు.ఇసుకమాఫియా రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని.నిలకడ లేని పాలనను చేస్తున్నారని కోండ్రు మురళీమోహన్ సీఎం పై మండిపడ్డారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే రైతులకు మళ్ళీ మంచిరోజులు వస్తాయన్నారు.రైతులకు పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయని. అయితే గిట్టుబాటు ధరలు రావటం లేదని అన్నారు జగన్ పాదయాత్ర సమయంలో రూ. 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని కోండ్రు మండిపడ్డారు.తెదేపా హయాంలో ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు ఏ పంటలువేసుకోవాలో సూచనలు చేశామన్నారు.ఇప్పుడు ఆ విధానమే లేదన్నారు.టీడిపి ప్రభుత్వం ఏర్పడగానే రైతు సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వగలమని కోండ్రు భరోసా ఇచ్చారు.అలాగే మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని గొడ్డలిపోటును గా చిత్రీకరించి ఎంపీ అవినాష్ రెడ్డిని కాపాడేందుకు సీఎం జగన్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.అనంతరం మాజీ విప్ కూన.రవికుమార్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన నాటినుంచి రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ ఆక్రమణలు దాడులతో విధ్వంసకర పాలనను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.అనంతరం బస్సు యాత్ర చేపట్టి రాజాం లో గల సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు కనీస కనీస సౌకర్యాలు అందించలేక కనీస వైద్య సదుపాయం అందించలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆలాగే రాజాం పాలకొండ జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రాజాం నుండి పొనుగుటివలస మీదుగా పయనమైన నాయకులకు మహిళలు అడుగడుగునా మంగళ హారతులు ఇస్తూ నీరాజనం పలికారు.అలాగే బొద్దూరు గుళ్ళ సీతారాంపురం.సోమరాజు పేట. అంబకండి.ఉంగరాడ మట్ట అలాగే వంగర మడ్డువలస డాం సందర్శించి సకాలంలో ఖరీఫ్ సీజన్లో రైతులకు నీరందించక రైతులు పండించే పంట లకు గిట్టుబాటు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అనంతరం రాజాం వంగర లో సమావేశం మరియు అరసాడలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు భీమిలి మండలం లో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : భీమిలి మండలం నిడుగట్టు ప్రాంతాలలో విద్యుత్ లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట,ఇతర మరమ్మతులు నిమిత్తం శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు మండలం లోని గొల్లలపాలెం, కుమ్మరిపాలెం, బిల్లలమెట్ట, మామిడిపాలెం, అనందవనం, జె.వి, అగ్రహారం, కొత్తవలస ప్రాంతాల్లోవిద్యుత్ నిలుపుదల చేయబడుననీ భీమిలి ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ఏఈ యు.శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు.పజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఉద్యోగ మేళాకు అనుహ్యస్పందన



కాకినాడ, విజయభాను న్యూస్ : ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమలశెట్టి సునీల్ తన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా స్థానిక జేఎన్టీయూ కళాశాల ప్రాంగణంలో రెండు రోజులు పాటు నిర్వహించనున్నారు. సుమారు 70 మల్టీ నేషనల్ కంపెనీలలో 3000 ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పించడం లక్ష్యంగా ఈ జాబ్ మేళాలో నిర్వహిస్తున్నారు.గురువారం ఈ జాబ్ మేళా శిబిరాన్ని జేఎన్టియూకె వైస్ ఛాన్సలర్ జీవిఆర్ ప్రసాద్ రాజు ప్రారంభించారు. మొదటి రోజు సుమారు పదివేల మంది అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెఎన్టియు వైస్ ఛాన్సర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ జేఎన్టీయూ ప్రాంగణంలో చలమలశెట్టి సునీల్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మాల నిర్వహించడం అభినందనీయమన్నారు. 60 కంపెనీలకు చెందిన హెచ్ఆర్లు ఈ ఎంపికల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు. అభ్యర్థులకు నచ్చిన సంస్థల్లో ఉద్యోగం ఎంపిక అయిన అభ్యర్థికి అదే రోజు జాయినింగ్ ఆర్డర్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

## రఘు ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్సిసి విద్యార్థులు భీమిలి బీచ్ క్లీనింగ్




భీమునిపట్నం, విజయభాను న్యూస్ : భీమిలీ మండలం దాకమర్రిలో ఉన్న రఘు కాలేజీలో భారత ప్రభుత్వం నిర్దేశించిన పునీత్. సాగర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రఘు ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్ సి సి విద్యార్థులు భీమిలి బీచ్ ను శుభ్ర పరిచారు ఇందులో భాగంగా ప్లాస్టిక్ వాడకం వాటి దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు పేపర్స్ బ్యాగ్స్ యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ భీమిలి తరపున దుకాణదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ కృష్ణ కిషోర్ సంతోషి నాగమణి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు రఘు సంస్థల చైర్మన్ రఘు కలిదిండి కార్యక్రమం నిర్వహించినందుకు అభినందించారు.

## శిష్టకరణములను ఓబీసీ జాబితాలో చేర్చాలి

రాజాం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ బీసి వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్పర్సన్ కంటి మహంతి అనూష పట్నాయక్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షులు ఎస్.ఎన్.కె మహంతి నాయకత్వం లో ఓబీసీ సాధన కార్యకర్తలు అందరూ విజయనగరంపార్లిమెంట్ సభ్యుడు, పార్లిమెంట్ లో బీసీ కమిటీ సభ్యుడు బెల్లాన చంద్ర శేఖర్ ను కలసి ఈ పార్లిమెంట్ సమావేశాల్లో శిష్టకరణములను ఓబీసీ జాబితాలో చేరేలా కృషి చేయ వలసింది గా కోరారు. ఆయన ఈ అంశం తన బాధ్యత అని తప్పనిసరిగా శిష్టకరణలను ఓబీసీ జాబితాలో చేరుతుంది. అని హామీ ఇచ్చారు. అనంతరం నేతలంతావిజయనగర జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీను (చిన శ్రీను) ను కూడా కలసి సమస్య వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున శిష్టకరణ సభ్యులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమ్మె నోటీస్ పోస్టల్ ఆవిష్కరణ

అనంతగిరి, విజయభాను న్యూస్ : అంగన్వాడీలు దీర్ఘంగా ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసు. పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు మండల కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి యూనియన్ అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు జి. కళావతి పి .మంజుల సమ్మె నోటీసును సంబంధిత సూపర్వైజర్లు కలిసి అందజేశారు అనంతరం సమస్యలతో కూడిన పోస్టల్ ను ఆవిష్కరించారు అనంతరం ఈ సందర్భంగా నాయకురాలు ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు ఆయలు దీర్ఘకాలికంగా ఎదురుకుంటున్న తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని నెల రోజులు సమ్మె బాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని అలాగే ఈనెల కలెక్టరేట్ ముట్టడి లో పాల్గొని విజయవంత చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కుమారి.చిలకమ్మ.సుమిత్ర. కన్య తదితరులు పాల్గొన్నారు.



## మ్యారేజ్ డే సర్టిఫికెట్ అందుకున్న సర్పంచ్ తనయుడు పల్లా

పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం పెద ముసిడివాడ పంచాయతీ లో శుక్రవారం జగనన్ సురక్ష కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న సురక్ష ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు.. అనంతరం ఇటీవలే పెండ్లి చేసుకున్న పెద్ద ముసుడి వాడ సర్పంచ్ పళ్ళ నాగమణి తనయుడు పల్లా కబాడీ అప్పారావుకు మ్యారేజ్ డే సర్టిఫికెట్ను అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కొటన రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కా రామనాయుడు, జె సి ఎస్ మండల కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, ఉపసర్పంచ్ అలమండ వెంకటలక్ష్మి, గ్రామ వైసిపి అధ్యక్షులు కలవల పల్లి సత్యనారాయణ, ఎంపీటీసీ అభ్యర్థి నందవరపు శీను, ఎలమర్తి బుజ్జి, ఎమ్మార్వో కనకారావు,ఈ ఓ ఆర్ డి పద్మజ, కార్యదర్శి ప్రసన్నకుమార్, వీఆర్వో అప్పారావు తదితరులు పాల్గొన్నారు..



## ఈ నెల 30 న కళాకారుల సంఘం ఎన్నికలు

### – సభ్యత్వ నమోదుకు 23 ఆఖరి తేదీ



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : సంగీత సంస్థలు, గాయకులతో నెలకొల్పిన విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘానికి ఈనెల 30న సీక్రెట్ బ్యాలట్ ద్వారా ఎన్నికలు జరగనుందని ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ చెన్నా తిరుమల రావు ప్రకటించారు. గురువారం రాత్రి విశాఖ పౌర గ్రంథాలయంలో జరిగిన కళాకారుల సర్వ సభ్య సమావేశంలో ఎన్నికల తేదీలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ కన్వీనర్ చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ పలు కళా సంఘాలు, కళాకారులు ఎన్నో సమస్యలతో శతమత మౌతున్నారని వారి సమస్యల పరిస్కారం కొరకు కొత్త పాలక వర్గం ఎన్నికలు అవసరమయ్యిందన్నారు.ఈనెల 23 లోపు సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలిపారు. 25 నామినేషన్ల స్వీకారణ, 30వ తేదీన సీక్రెట్ బ్యాలట్ పద్ధతిలో ఎన్నికలు జరువుతోందన్నారు. కళలు, కళాకారులను సేవ చేయాలన్న దృక్పదం కలిగిన వారు పోటీల్లో నిలబడాలని చెన్నా వివరించారు. మరిన్ని వివరాలకు 8179605267 నంబర్ కు సంప్రదించాలని కోరారు. తొలుత 9 మందితో ఏర్పాటైన ఆడ హాక్ కమిటీలో చెన్నా తిరుమలరావు ను ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ గా ఎన్నుకున్నారు. సమావేశంలో తాత్కాలిక కమిటీ సభ్యులు కొణతాల రాజు, మహ్మద్ ఖాన్, భయ్యా శ్రీనివాస్, జెఎంఆర్ నెహ్రూ, ఫణి భూషణ్, డి. భూపతిరావు, కందర్ప రాధ, ఎం. త్రినాధ్‌రావు, గంటి నాగేశ్వరరావు పాలొనిన మాట్లాడారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నబాబు...

కాకినాడ రూరల్.. (విజయభాను న్యూస్) : స్థానిక వైద్య నగర్ ఎమ్మెల్యే కన్నబాబు క్యాంప్ కార్యాలయంలో ఇటీవల కరప మండలం ఉప్పలంక గ్రామంలో మత్స్యకార కుటుంబమైన వై దాడి నూకరాజు ఎలక్ట్రికల్ షాక్ తో చనిపోతే ఆ కుటుంబానికి ఎమ్మెల్యే కన్నబాబు రూరల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కురసాల సత్య నారాయణ రెండు లక్షల రూపా యల చెక్కును ఆ గ్రామ సర్పంచ్ బొమ్మిడి నయేమి సతీష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, పింకీ శ్రీలక్ష్మి సత్తిబాబు, కరప జడ్పిటిసి యాళ్ళ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమల బంద్ ను వెంటనే విరమించండి

**శ్రీకాకుళం :** కార్మికుల ఉపాధిని దెబ్బతీసే పరిశ్రమల బందు వెంటనే విర మించి కార్మికులందరికీ ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్య దర్శి పి.తేజేశ్వర రావు డిమాండ్ చేశారు. శుక్రవారం మందస మండలం రాధాకృష్ణ పురం సారంగపురం జంక్షన్ లో జీడి యాజమాన్యాలు పరిశ్రమల బందు వెంటనే విరమించాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని బందు కాలానికి కార్మికులందరికీ వేతనాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు

# నీతి నిజాయితీ గల నాయకుడే ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తారు

- ఘనంగా మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ జన్మదిన వేడుకలు
- హాజరైన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ముఖ్య నాయకులు
- వేలాదిగా తరలివచ్చిన దాసన్న అభిమానులు
- పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన మాజీ మంత్రి కృష్ణ దాస్





నరసన్నపేట(విజయభాను న్యూస్): నిజాయితీ గల రాజకీయ నాయకుడు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తారని అటువంటి ఉత్తమ లక్షణాలున్న మా దాసన్న మీ అందరి ప్రేమకు దాసుడని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శుక్రవారం మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ జన్మదిన వేడుకలను స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ప్రజా జీవితాన ఉన్న వారికి ప్రజల సంతోషమే ప్రధాన ధ్యేయమని, అలాంటి వారు ఇవాళ ఈ జన్మదిన వేడుకలు చేయడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. మనమందరం ఒకే లక్ష్యం కోసం పని చేస్తున్నాం అని, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పాలనలో సరికొత్త ఒరవడి తీసుకుని వచ్చామని అని అన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో ఏమీ పొందని వారు ఉన్నారు అని, ఏ ప్రయోజనం కానీ ఏ లబ్ధి కానీ పొందని వారిని గుర్తించి వారికి ఆసరాగా నిలుస్తున్నామని చెప్పారు. అలాంటి వారికి అండగా ఉండేందుకు రాజ్యాంగం లో పొందు పరిచిన విధంగా వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు రూపకల్పన చేశామని తెలిపారు. ఇవాళ 31 లక్షల మందికి సొంత ఇంటి స్థలం ఇచ్చామని వెల్లడించారు. అలానే పథకాల ద్వారా డబ్బు దుబారా అవుతుందని చంద్రబాబు, అయనకు వెన్నుదన్నుగా ఉన్న ఎల్లో మీడియా విష ప్రచారం చేసినా దానిని వైఎస్సార్ కార్యకర్తలంతా తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు. పథకాలే వృథా అన్న చంద్రబాబు మొన్నటికి మొన్న రాజమండ్రిలో ఈ ప్రభుత్వం కన్నా ఎక్కువ డబ్బులు తాము అధికారంలోకి వస్తే ఇస్తామనడం విడ్డూరం అని వ్యాఖ్యానించారు.



### మళ్ళీ అధికారం మనదే : ధర్మాన కృష్ణదాస్

జన్మదిన వేడుకల్లో భారీగా తరలివచ్చిన అభిమానులను, పార్టీ నాయకుల్ని ఉద్దేశించి మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ

వచ్చే ఎన్నికల్లో కూడా మళ్లీ అధికారం లోకి జగన్ వస్తారన్నారు. ప్రజలకు ఆర్థిక అండగా ఉన్న రోజునే అసలైన అభివృద్ధి అని అభిప్రాయపడ్డారు. విద్యా,వైద్యం పరంగా వారికి అండగా ఉండడం అన్నది ఓ ప్రభుత్వ విధి అని అన్నారు. ఆకలి అన్నది దరి చేరకుండా మంచి చదువు ఉన్నరోజునే అసలైన అభివృద్ధి అని, ఇదే సీఎం జగన్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజ లకొసం చేస్తున్నది అని వివరించారు.



నిరక్షరాస్యులకు మంచి విద్య అందించి, ప్రపంచంతో పోటీపడాలి అనే విధంగా సంబంధిత రంగంలో అనేక సంస్కరణలు చేపట్టాం అని తెలిపారు. ప్రభుత్వ రంగ వ్యవస్థలలో అవినీతి పూర్తిగా ప్రక్షాళన చేశామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకు వచ్చామని, అలానే ఆంధ్రావనిని దేశంలోనే ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్న విధంగా పాలన విషయమై పలు సంస్కరణలు అమలు చేస్తున్నామని అన్నారు. జగనన్న సురక్ష ద్వారా పాలనను మరింత స్థానికం చేశారన్నారు. అధికార యంత్రాంగం ఇవాళ సామాన్యుడి గుమ్మానికే నేరుగా చేరుకుని సంబంధిత సేవలను అందిస్తున్నారని చెప్పారు. జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలను ఇవాళ అందుబాటులోకి తీసుకుని వచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి లాంటి సమర్థ నాయకత్వాలకు మరోసారి అధికారం అందించాలని ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ధర్మాన కృష్ణదాస్ అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముందుగా భారీ కేక్ కట్ చేశారు. ఈ సభలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చే యువతకు ధర్మాన కృష్ణదాస్ జీవితానుభవాలు ఉంతో మార్గదర్శకం చేస్తాయన్నారు. ఇలాంటి పుట్టినరోజులు ఇంకెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సభలో బీసీసెల్ జోనల్ ఇన్ చార్జి డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య, శాసనమండలి సభ్యులు నర్తు రామారావు, దువ్వాడ శ్రీనివాస్,



పాలవలస విక్రాంత్, జెడ్పీ చైర్మన్ పిరియా విజయ, ధర్మాన రామదాసు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఎమ్మెల్యేలు గొర్లె కిరణ్, విశ్వసరాయి కళావతి, కార్పొరేషన్ల చైర్మన్లు అంధవరపు సూరిబాబు, పేరాడ తిలక్, పంగ కృష్ణవేణి భావాజి నాయుడు, రాజాపు హైమవతి అప్పన్న, చీపురు రాణి, కృష్ణమూర్తి, సుడా చైర్మన్ కోరాడ ఆశాలత గుప్తా, నరసన్నపేట నియోజకవర్గంలోని ఎంపీపీలు ఆరంగి మురళీధర్, వాన గోపి, ముద్దాడ దమయంతి భైరాగినాయుడు, జెడ్పీటీసీలు చింతు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.





## భవిష్యత్తు అవసరాలకు అందుబాటులోకి నీటి వనరులు

- ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి - జల జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో ప్రతీ ఇంటికి త్రాగునీరు

ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పం

ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, పొందూరు, జూలై 7 :నీటి లభ్యత వినియోగం పై ప్రతి ఒక్కరూ సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా త్రాగునీరు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పనిచేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాల కల్పన సీఎం జగన్ కృషి చేస్తున్నరని అందులో భాగంగా పొందూరు మండలం గోరింట గ్రామంలో సుమారు 60 లక్షల నిధులతో జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచి నీటి కొళాయి శంఖు స్థాపన మరియు పైడిజోగిపేట గ్రామంలో 8 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి ప్రారంభోత్సవం చేశారు అనంతరం సుమారు 41 లక్షల నిధులతో పైడి జోగీ పేటకు బి టి రోడ్డుకు శుక్రవారం స్పీకర్ తమ్మినేని శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఒక్కరికి అందించడమే తమ ప్రభుత్వం యొక్క అంతిమ లక్ష్యమన్నారు. కలుషితమైన నీరు తాగే క్రమంలో పలు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు.స్వచ్ఛమైన గాలి ఎంత ముఖ్యమో స్వచ్ఛమైన నీరు అంత అవసరం అన్నారు.నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు జల జీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## హైరానా పెడుతున్న హెచ్ఐవీ

బెంగళూరు: రాష్ట్రంలో హెచ్ఐవీ బాధితుల సంఖ్య క్రమంగా విస్తరిస్తున్న దాఖలాలున్నాయి. ప్రతిఏటా రెండు వేల కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్ర ఎయిడ్స్ ప్రివెన్షన్ సొసైటీ హెచ్ఐవీ పరీక్షలను పెంచడం ద్వారా బాధితులను గుర్తింపునకు ప్రయత్నిస్తోంది. హెచ్ఐవీ/ ఎయిడ్స్ మహమ్మారిని అరికట్టేందుకు పలు కార్యక్రమాలు చేపట్టినప్పటికీ కేసుల సంఖ్య అదుపులోకి రావడం లేదు.

హెచ్ఐవీ బాధితుల్లో దేశంలో కర్ణాటక 17వ స్థానంలో ఉండడం కొంచెం మంచి విషయమే. కాగా, గతేడాది ఏకంగా రాష్ట్రవ్యాప్తంగా 13,338 మంది హెచ్ఐవీ బారిన పడ్డారు. 2020-21లో మొత్తం 10,095 మందికి, 2021-22లో 11,178 మందికి హెచ్ఐవీ సోకింది. కాగా, అసురక్షిత శృంగారం వల్లే హెచ్ఐవీ కేసులు ఎక్కువగా ప్రబలుతున్నట్లు ప్రభుత్వ సర్వేలో తేలింది.

### లక్షిత వర్గాలకు టెస్టులు

ఈ నేపథ్యంలో ఎయిడ్స్ ప్రివెన్షన్ సొసైటీ హెచ్ఐవీ గురించి ముందస్తు జాగ్రత్తగా కొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. హెచ్ఐవీ కేసులను తగ్గించేందుకు సొసైటీ కొత్త కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమంలో భాగంగా లైంగిక కార్యకర్తలు (సెక్స్ వర్కర్స్), ట్రక్ డ్రైవర్లు, డ్రగ్స్ వాడేవారు, హిజ్రాలు, రోజువారీ కూలీలు ఎక్కువగా అసురక్షిత శృంగారంలో పాల్గొంటున్నారని సమీక్షలో సొసైటీ గుర్తించింది.

వీరినే లక్షిత వర్గాలు అని పిలుస్తారు. వారి జాబితాను తయారు చేసి అందరికీ హెచ్ఐవీ టెస్టులను చేస్తోంది. వీరిలో పాజిటివ్ వచ్చిన వారికి వైద్య సేవలను, ఉచిత ఔషధాలను అందిస్తోంది. ఇప్పటికే 86 శాతం మేర ఈ కార్యక్రమం కార్యరూపం దాల్చింది.

రాష్ట్రంలో మొత్తం 71 ఏఆర్టీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో హెచ్ఐవీ బాధితులకు ఉచితంగా చికిత్స అందిస్తున్నారు. అయితే ఈ కేంద్రాల్లో అపరిశుభ్రత, నర్సులు, మందుల కొరత ఎక్కువగా వేధిస్తోంది. దీంతో బాధితులు ఇక్కడికి రావాలంటే భయపడాల్సి వస్తోంది. రాజీవ్‌గాంధీ వసతి యోజన కింద వసతి, చికిత్స, ఉచిత ప్రయాణానికి డబ్బులు చెల్లిస్తున్నారు. హెచ్ఐవీ బాధిత విద్యార్థులకు ఉచిత కాలేజీ విద్య, ఉపకార వేతనాలు, ధనశ్రీ యోజన కింద రూ. 40 వేల రుణం, ఉచిత రైల్వే ప్రయాణం, ఉచిత రక్తసేవలు వంటి అనేక సౌకర్యాలను ప్రభుత్వాలు బాధితులకు కల్పిస్తున్నాయి.

# వైస్సార్ జయంతి ని విజయవంతం చేయండి

## పార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ని విజయవంతం చేయాలని విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ బాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్క రించుకొని నేడు శనివారం మద్దిలపాలెం లో గల పార్టీ కార్యాలయంలో ఉదయం 8:30 గంటలకు జరిగే కార్యక్రమం లో వైస్సార్సీపీ విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లా ల పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పాల్గొంటారని కావున పార్టీ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, సమన్వయ కర్తలు, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, జోనల్ ఇన్ చార్జులు, జిల్లా అనుబంధ అధ్యక్షులు , కార్పొరేటర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, రాష్ట్ర, జిల్లా వివిధ డైరెక్టర్లు, వార్డు పార్టీ అభ్యర్థులు, పార్టీ మండల మరియ వార్డు అధ్యక్షులు , ఎంపిటిసిలు, సర్పంచ్లు, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ మహిళా నాయకులు, రాష్ట్ర , జిల్లా, వార్డు , మండలం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు , కార్యవర్గం సభ్యులు, పార్టీ కార్యకర్తలు అందురు పాల్గోన్నాలని పిలుపినిచారు.

ఈ కార్య క్రమంలో అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర చెర్మన్లు, జోనల్ విభాగాల ఇంచార్జ్ లు, తదితరలు పాల్గొన్నారు.

# పైస ఖర్చు లేకుండా ఇంటి వద్దకే ధ్రువీకరణ పత్రాలు

## ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు




చీడికాడ(విజయభాను న్యూస్): చీడికాడలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ ధృవీకరణ పత్రాల కోసం ఎలాంటి ఇబ్బందులు పడరాదనే సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సహకారంతో సులభంగా అందిస్తున్నామని ప్రజల సంక్షేమానికి పెద్ద పేట జగనన్న వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీడికాడ జడ్పిటిసి ఎంపీపీ,ఎమ్మార్వో, ఎంపిడిఓ, మండల కన్వీనర్ పలువురు అధికారులు, ప్రజాప్రతి నిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ మేయర్ హెరిటేజ్ వాక్

## జాతీయ, అంతర్జాతీయ మేయర్లతో కలిసి చారిత్రాత్మక కట్టడాల పరిశీలన

## జీ-20 సదస్సు రెండో రోజు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మేయర్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న జీ-20, అర్బన్-20 సదస్సులో విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి రెండో రోజూ పాల్గొన్నారు. అందులో భాగంగా జాతీయ, అంతర్జాతీయ మేయర్లతో కలిసి ఆమె అహ్మదాబాద్‌లో శుక్రవారం ఉదయం 'హెరిటేజ్ వాక్'లో పాల్గొన్నారు. నడుచుకుంటూ వెళ్లి అక్కడి ఏడు చారిత్రాత్మక కట్టడాల్ని పరిశీలించారు. కాలుపుర్ నారాయణ్ టెంపుల్, కవి దాల్పత్రం చౌక్, శాంతినాథ్ నిపూల్, తాంక్షల్ ని హవేలీ, అష్టపడ్జి దేహర్సర్, హర్‌కుర్వార్ శేతని మేన్షన్, జామా మసీదు విశేషాల్ని అహ్మదాబాద్ మేయర్ సమక్షంలో అక్కడి స్థానిక గైడ్ వీరందరికీ వివరించారు. అనంతరం సదస్సులో మేయర్ పాల్గొని సదస్సు ముఖ్యోద్దేశ్యాన్ని తెలుసుకున్నారని విశాఖలోని మేయర్ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.



## కీలక పరిణామం.. బ్రిజ్‌భూషణ్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్‌కు ఢిల్లీ కోర్టు శుక్రవారం సమన్లు జారీ చేసింది. ఆరుగురు మహిళా రెజ్లర్లు బ్రిజ్ భూషణ్ సింగ్ తమను లైంగిక వేదించడంతో పాటు బెదిరింపు చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. దీనిని పరిగణలోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై కేసు నమోదు చేశారు. ఈ కేసులో చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు బ్రిజ్ భూషణ్ సింగ్‌కు సమన్లు జారీ చేసింది. జూలై 18న కోర్టుకు హాజరుకావాలని కోరింది. బ్రిజ్ భూషణ్ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌కు కూడా కోర్టు సమన్లు జారీ చేసింది.

# స్మార్ట్ నానో టెక్నాలజీ ప్రయోజనాలు అనేకం

## గీతం అంతర్జాతీయ సదస్సులో ఆసక్తి రేకెత్తించిన ప్రసంగాలు



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** అతి సూక్ష్మ పరిమాణంలో (నానో) తయారు చేసే సాంకేతిక ఉపకరణాలను వైద్య ఆరోగ్యరంగం నుంచి శక్తి వనరుల ఉత్పాదన, నిర్మాణ రంగంలో ఉపయోగించడం భవిష్యత్తులో ఆయారంగాల స్వరూప స్వభావాలను పూర్తిగా మార్చివేయనున్నదని ముఖ్యంగా స్మార్ట్ నానో టెక్నాలజీల పై జరుగుతున్న పరిశోధనలు అనేక ప్రయోజనాలను అందించనున్నాయని గీతం వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో వివిధ దేశాల శాస్త్రవేత్తలు వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం మరియు ఖతార్‌లోని ఖతార్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న స్మార్ట్ నానోటెక్నాలజీస్ అంతర్జాతీయ సదస్సులో శుక్రవారం ఆసక్తికర చర్చలు జరిగాయి. దక్షిణ కొరియా ఇన్హా విశ్వవిద్యాలయం క్రియేటివ్ రీసెర్చ్ సెంటర్ డైరక్టర్ ప్రొఫెసర్ జోవాన్ కిమ్ మాట్లాడుతూ చెట్ల నుంచి లభించే నానోసెల్యులోజ్‌తో తయారయ్యే వివిధ రకాల ఉత్పత్తుల ప్రయోజనాలను వివరించారు. మొక్కల నుంచి తీసే సెల్యులోజ్‌ను టైటానియం డై ఆక్సైడ్, నానో ట్యూబ్స్ తదితరాలతో కలిపి నూతన టెక్నాలజీని తాము అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఓమన్ దేశానికి చెందిన సుల్తాన్ ఖబూస్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఖలీఫా అల్‌జబరి మాట్లాడుతూ ఫెర్రోక్రోమ్ పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థాలను అమెరికా, నార్వే, స్వీడన్, చైనా దేశాలలో రహదారుల నిర్మాణానికి ఇతర కట్టడాలలో ఉపయోగించడం జరుగుతోందని ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ఫెర్రోక్రోమ్ వ్యర్థాలను కాంక్రీట్‌తో కలిపి నానో ఉత్పత్తులుగా వాడుతున్నారని తెలిపారు. ఖతార్ దేశానికి చెందిన ఖతార్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ జాన్ ఖబీబాన్ మాట్లాడుతూ త్రిడి ప్రింటింగ్ పరిజ్ఞానం ఉపయోగించి కృత్రిమంగా చర్మం ఏవిధంగా తయారు చేయవచ్చో వివరించారు. సెన్సార్‌లను అమర్చి కృత్రిమ చర్మం స్పందనలు సహితం గ్రహించేలా చూడవచ్చునన్నారు. దీనికి అవసరమైన నానో పదార్థాలను ఆయన వివరించారు.

ఎక్స్‌క్వింజ్ లైఫ్ సైన్సెస్ సంస్థ వ్యవస్థాపకుడు కులదీప్ రజిదా మాట్లాడుతూ అత్యవసర ఔషధాలు, టీకాలను, రక్తనిధిని నియమిత ఉష్ణోగ్రతల మధ్య ఉంచుతూ అవసరమైన ప్రాంతానికి రవాణా చేయడంలో స్మార్ట్ ప్యాకేజింగ్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. దీనికి సంబంధించిన నానో టెక్నాలజీని ఆయన తెలియ జేశాడు. సదస్సు కో కన్వీనర్ ప్రొఫెసర్ అనీమా దధిచి మాట్లాడుతూ సదస్సులో బయోమెటీరియల్స్, సోలార్ సెల్స్, సెమీకండక్టర్ టెక్నాలజీ, హైడ్రోజన్ ప్రొడక్షన్, స్మార్ట్‌నానో సెన్సార్స్, టిష్యూ ఇంజనీరింగ్, త్రిడి మరియు 4డి ప్రింటింగ్, హైటెక్ డివైజస్, ఇనార్గానిక్ మరియు సాఫ్ట్‌మెటీరియల్స్ తదితర అంశాలపై నిపుణుల ప్రసంగాలు ఆలోచనలు రేకెత్తించేవిగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సదస్సు సంధానకర్తగా ప్రొఫెసర్ వేణుగోపాల్ తదితరులు వ్యవహరించారు. అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగియనుంది.

# కీలక పరిణామం.. బ్రిజ్‌భూషణ్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు



రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్‌కు ఢిల్లీ కోర్టు శుక్రవారం సమన్లు జారీ చేసింది. ఆరుగురు మహిళా రెజ్లర్లు బ్రిజ్ భూషణ్ సింగ్ తమను లైంగిక వేదించడంతో పాటు బెదిరింపు చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. దీనిని పరిగణలోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై కేసు నమోదు చేశారు. ఈ కేసులో చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు బ్రిజ్ భూషణ్ సింగ్‌కు సమన్లు జారీ చేసింది. జూలై 18న కోర్టుకు హాజరుకావాలని కోరింది. బ్రిజ్ భూషణ్ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌కు కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. జూన్ 2న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణల ఆధారంగా ఢిల్లీ పోలీసులు రెండు ఎఫ్ఐఆర్‌లతో పాటు 10 ఫిర్యాదులు నమోదు చేశారు. డబ్ల్యుఎఫ్ఐ చీఫ్‌పై వచ్చిన ఫిర్యాదుల్లో మహిళా రెజ్లర్లను అనుచితంగా తాకడం, వారి చాతీపై చేయి వేయడం, నడుము బాగాన్ని చేతితో తడమడం లాంటివి చేసేవాడంటూ పేర్కొన్నారు.

# ఆదరాభిమానాలతో సురక్ష



మధురవాడ (విజయభాను న్యూస్) : గత ప్రభుత్వాలు ఏనాడూ ప్రజలను పట్టించుకు కొలేదని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి అవంతి ఫంక్షన్ హాలో ప్రజల ఆదరాభిమానాల నడుమ అట్టహాసంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అవంతి మాట్లాడుతూ 6వ వార్డులో సుమారు 40 కోట్లు రూపాయలుతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కోటి రూపాయలు తో అర్బన్ హెల్త్ సెంటర్, కొమ్మధీ చెరువు, 4 వేలకు పైగా ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఇలా వార్డును అభివృద్ధి చేసిన ప్రతిపక్షాలు ఓర్వలేక ఎన్నో రకాలుగా ఆరోపణలు చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి పేద ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. వార్డులో స్లమ్ అనేది లేకుండా చేయాలన్నది నా ఉద్దేశం అని తెలిపారు. అలాగే ముఖ్యంగా రేవళ్ల పాలెం, నగరం పాలెం లో నిలిచిపోయిన మాస్టర్ ప్లాన్ రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కరించాలని, వాంబె కాలనీలో నివసిస్తున్న పేద ప్రజల నివాసాలకు అవసరమయ్యే మరమ్మత్తులు నిధులు చేరుకుర్చలని, అలాగే చంద్రం పాలెం ఉన్నత పాఠశాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ను ఏర్పాటు చేయాలంటూ జీవీఎంసీ కమిషనర్ ను కోరారు. కమిషనర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ విద్యకు, వైద్యానికి ముఖ్యమంత్రి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. మధ్య వ్యక్తులు లేకుండా ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ప్రతి అధికారి కూడా ప్రతి ఇంటికి వెళ్ళి వాళ్ళ సమస్యలను తెలుసుకోవాలి అని తెలిపారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాలకు తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి పథకం కూడా నేరుగా ఇంటికే రావడం చాలా ఆనందంగా ఉంది. అలాగే ఈ సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం లక్ష్మి వాని పాలెం లో గ్రామస్థులతో కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. అలాగే సుమారు 14 లక్షలతో అశోక్ నగర్ ఎస్ సి ఎస్టీ కాలనీ పార్క్ లో బహిరంగ వ్యాయామ పరికరాలు, పిల్లల ఆటల పరికరాలను అయన ప్రారంభించారు.

అనంతరం బి2 కాలనీ లో సుమారు 20 లక్షలతో కమ్యూనిటీ హాలు ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, 6వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ విప్ ముత్తుంశెట్టి లక్ష్మి ప్రియాంక, భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి ముత్తుంశెట్టి మహేష్, ఎం ఆర్ ఓ రమణయ్య, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, నగరాల చైర్మన్ పిల్లా సుజాత సత్యన్నారాయణ, 5,6 వ వార్డు అధ్యక్షులు పోతిన హనుమంత్ రావు, బొట్ట అప్పలరాజు, వాండ్రాసి రవి, గాదె రోషీ రెడ్డి, పిల్లా కృష్ణ మూర్తి పాత్రుడు, పోతిన ప్రసాద్, పోతిన ఏల్లాజి, నగర కార్పొరేషన్ డైరెక్టర్ కురిటి లోహిత్, సచివాలయ సిబ్బంది, పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com